ఎమ్మెల్సీ అలుగుబెల్లి దీక్షకు మద్దతుగా ప్రదర్శనలు

నవతెలంగాణ-నల్లగొండ

ఈ నెల 27 న ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు నిర్వహించాలని, గత తొమ్మిది మాసాలుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలనే డిమాండ్‌తో హైదరాబాద్‌లో ఇంది పార్కు వద్ద ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి నిర్వహించబోయే నిరసన దీక్షకు మద్దతుగా జిల్లా వ్యాప్తంగా నిర్వహించే నిరసన ప్రదర్శనలు విజయవంతం చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఎడ్ల సైదులు, పెరుమాళ్ళ వెంకటేశం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యలను చాలా కాలంగా నిర్లక్ష్యం చేస్తున్నందుకు ఎమ్మెల్సీ నిరసన దీక్ష తాము సంపూర్ణ మద్దతు ఉంటుందని నల్లగొండ జిల్లా కమిటీ తెలిపింది. ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి హైదరాబాదులో ఇందిరా పార్క్ వద్ద చేస్తున్న నిరసన దీక్షకు మద్దతుగా డివిజన్, జిల్లా కేంద్రంలో జరిగే ర్యాలీలలో ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

శనివారం 27 మే 2023

ఉష్ణోగ్రతలు

	గరిష్ఠ	కనిష్ఠ
నల్లగొండ	42.0	24.4
సూర్యాపేట	41.7	32.1
యాదాద్రిభువనగిరి	42.9	30.3

12 స్థానాల్లో గులాబీ జెండా ఎగరవేస్తాం

- బీఆర్ఎస్‌కు కంచుకోటగా ఉమ్మడి జిల్లా
- కేసీఆర్‌తోనే జిల్లా అభివృద్ధి
- మిర్యాలగూడను అద్భుతంగా అభివృద్ధి చేసిన భాస్కర్‌రావు
- ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన మంత్రులు





నవతెలంగాణ-మిర్యాలగూడ

వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 స్థానాలో గులాబీ జెండా ఎగరబోతున్నదని ఆర్థిక, వైద్యారోగ్యశాఖ,



విద్యుత్‌శాఖ మంత్రులు తన్నీరు హరీష్‌రావు, గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి జోస్యం చెప్పారు. మిర్యాలగూడ పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో 15 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న వంద పడకల ఆస్పత్రి భవనాన్ని, 5.80 కోట్లతో నిర్మిస్తున్న 29 పిహెచ్సి కేంద్రాల భవన నిర్మాణాన్ని వారు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎన్ఎస్పీ క్యాంపులో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో వారు మాట్లాడారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా చరిత్రలో ఇప్పటివరకు ఏ పార్టీ కూడా 12 స్థానాలు గెలవలేదని, కంచుకోటలుగా చెప్పుకున్న కాంగ్రెస్, టీడీపీలో సైతం ఆరు స్థానాల కంటే ఎక్కువగా గెలవలేదని చెప్పారు. కానీ జిల్లా ప్రజలు కేసీఆర్ పై నమ్మకం ఉంచుకొని 12 స్థానాలను గెలిపించాలని గుర్తు చేశారు. ఇప్పుడు ఉమ్మడి నల్గొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీకి కంచుకోటగా నిలిచిందని, జిల్లా ప్రజల రుణాన్ని ఎప్పటికీ తీర్చలేమని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో సైతం 12 స్థానాల్లో గులాబీ జెండాను ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. నల్లగొండ, మిర్యాలగూడ, సూర్యాపేట ప్రధాన పట్టణాలు వేగంగా అభివృద్ధి చెందాయని తెలిపారు. ఉమ్మడి జిల్లా ప్రజలు ఎంతో చైతన్య వంతులని, అబద్దాలు, మోసపూరిత మాటలు చెప్పినంత మాత్రాన ప్రజలు మోసపోయే అవకాశం లేదన్నారు. ప్రజలు ఆలోచించి ఓటు వేస్తారని ఈసారి కూడా 12 నియోజకవర్గాల్లో గులాబీ జెండా ఎగరబోతుందని తెలిపారు. బడా నాయకులని చెప్పుకుంటున్న కాంగ్రెస్లో తండ్రి ఒక నియోజకవర్గం, కొడుకు ఒక నియోజకవర్గం, భర్త ఒక చోట భార్య ఒక చోట, తమ్ముడు ఒక చోట, అన్నయ్య ఒకచోట పోటీ చేసినందుకు సిద్ధమవుతున్నారని చెప్పారు. వాళ్ళ అధికారులు ఉన్నప్పుడు కనీసం జిల్లా అభివృద్ధి కోసం ఏనాడు పట్టించుకోలేదని, రాజవరం పొలాలు ఎండుతుంటే చూసి చూడనట్టుగా ఉన్నారని గుర్తు చేశారు. సాగునీరు లేక పంట పొలాలు ఎండిపోయాయని తెలంగాణ సాధించుకున్నాక జిల్లాలో రెండు పంటల సాగు అవుతుందని ఇప్పటివరకు 16 సార్లు పంటలను సాగు చేశామని చెప్పారు. రాజవరం ప్రాజెక్టును పూర్తి చేసి ఎండిపోయిన పొలాలను సస్యశ్యామలం చేశామని, అది కేసీఆర్ ప్రభుత్వంతోనే సాధ్యమైందన్నారు. నల్లగొండ, సూర్యాపేట జిల్లా కేంద్రాలలో రెండు మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్ కి దక్కుతుందన్నారు. 3.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి జిల్లా అగ్రస్థానం నిలిచిందన్నారు. సూర్యాపేట కంటే అధిక నిధులు మిర్యాలగూడకు తెచ్చారన్నారు. ఐనా ఇంకా నిధులు కావాలని మాతో కొట్లాడుతున్నాడని చెప్పారు. ఏరియా ఆస్పత్రిలో ఇప్పటికే ఐసీయూ కేంద్రాన్ని ప్రారంభించామని, భాస్కర్‌రావు సూచన మేరకు సిటీ స్కాన్, డి ఫాక్స్ స్కానింగ్ సెంటర్, ఐసీయూ సామర్థ్యం పెంపు, బ్లడ్ బ్యాంకు యూనిట్ మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. భాస్కరరావు నాయకత్వంలో మిర్యాలగూడ ఎంతో అభివృద్ధి చెందిందని మరింత అభివృద్ధి చేసేందుకు తమ వంతు సహకారం అందిస్తామని చెప్పారు. ఎన్నో ఏళ్ళుగా ఎన్ఎస్పి క్యాంపులో నివాసముటున్న సి టైప్ క్వార్టర్స్ వారికి క్రమబద్ధీకరించినందుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ప్రజాసేవ కోసం భాస్కర్ రావు తఫన పడుతున్నాడని, మరో మరో ఆయనకి అవకాశం ఇచ్చి గెలిపించాలని కోరారు.



నియోజవర్గంలో 4,500 కోట్లతో అభివృద్ధి : ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ నియోజకవర్గంలో ఇప్పటివరకు 4,500 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు తెలిపారు. ఇందులో 1100 కోట్లుతో మిర్యాలగూడ పటం అభివృద్ధి చేసినట్లు తెలిపారు. మిర్యాల పట్టణంలో 200 కోట్లతో సీసీ రోడ్లు, డ్రెయినేజీలు ఏర్పాటు చేశామని చెప్పారు. ఫోర్ లైన్ రోడ్ల నుండి సిక్స్ లైన్ రోడ్‌లో విస్తరణ చేపట్టామన్నారు. పట్టణంలోని ప్రధాన కూడల్లో సుందరవణంగా తీర్చిదిద్దామని చెప్పారు. 15 కోట్లతో అదనంగా వంద పడకల ఆసుపత్రి నిర్మిస్తున్నామన్నారు. ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు కల్పన కోసం కృషి చేసినట్టు తెలిపారు. 4.50 కోట్లతో వెజ్ నాన్ వెజ్ మార్కెట్ ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. 139 కోట్లతో రైల్వే స్టేషన్ నుండి ఈదురుడం వరకు రోడ్ల విస్తరణ పనులు చేపట్టుతున్నామని తెలిపారు సుమారు మూడు కోట్లతో ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాన్ని నిర్మిస్తున్నామని చెప్పారు అదనంగా బస్తి దాఖానాలు అవసరం ఉన్నాయని వాటిని మంజూరు చేయాలని కోరారు. ఎస్ జి ఎఫ్ నిధుల మంజూరుకు సహకరించాలని కోరారు. కోట్ల రూపాయలతో లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మిస్తున్నామని ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామన్నారు. ప్రతి గ్రామంలో పల్లె ప్రకృతి, వైకుంఠధామలు ఏర్పాటు చేశామని తెలిపారు. మిర్యాలగూడ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, మిర్యాలగూడను జిల్లాగా ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగ యాదవ్, శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, నోముల భగత్, రవీంద్ర కుమార్ నాయక్, సానంపూడి సైదిరెడ్డి, ఎమ్మెల్సీ ఎంసీ. కోటిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి , మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్, ఎంపీపీ నూకల సరళ హనుమంతురెడ్డి, వైస్ చైర్మెన్ కుర్ర కోటేశ్వరరావు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, కౌన్సిలర్లు, పిఎసిఎస్ చైర్మెన్లు, డైరెక్టర్లు, వార్డు, గ్రామ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.



వెంకట్‌రెడ్డి మృతి సీపీఐ(ఎం)కు తీరనిలోటు

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్



పట్టణానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు పులిచింతల వెంకటరెడ్డి మృతి సీపీఐ(ఎం)కు తీరని లోటని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు.శుక్రవారం ఆయన వెంకట్‌రెడ్డి మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ పట్ల అంకితభావంతో పనిచేసి పార్టీ అభివృద్ధికి ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు.పేద ప్రజల సంక్షేమం కోసం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యమాలు మరువలేనివన్నారు. ఫోన్‌లో వెంకటరెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించారు. శనివారం జరిగే అంత్యక్రియలో పాల్గొంటానన్నారు.

వెంకట్‌రెడ్డి మృతి పట్ల సంతాపం

పట్టణానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు పులిచింతల వెంకటరెడ్డి మృతి పట్ల ఆపార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి సంతాపం తెలిపారు.శుక్రవారం ఆయన వెంకటరెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలేసి నివాళు లర్పించారు.పార్టీకి వెంకట్‌రెడ్డి చేసిన సేవలను కొనియాడారు.

అంత్యక్రియలకు హాజరుకానున్న తమ్మినేని..

పట్టణంలో శనివారం జరిగే వెంకట్‌రెడ్డి అంత్యక్రియలకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరుకానున్నట్లు పట్టణ కమిటీ ఓ ప్రకటనలో తెలిపింది.పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, ,మల్లు లక్ష్మీ, నంద్యాల నర్సింహారెడ్డి, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి హాజరుకానున్నట్టు పేర్కొంది.కాగా అంత్యక్రియలో పార్టీ నాయకులు ,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మేదరమెట్ల వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

బస్తీ దవాఖానాలను సద్వినియోగం చేసుకోవాలి

- వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ-నేరేడుచర్ల



బస్తీ ఆస్పత్రితో సుస్తికి ఇక స్వస్తి చెప్పాలని బస్తీ దవాఖానలు ప్రజల ఆరోగ్యానికి దోస్తీ దవాఖానలు అయ్యాయని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు.శుక్రవారం నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలోని రామాపురంలో బస్తీ దవాఖానను మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగంధర్, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి,నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమూర్తి లింగయ్యలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ప్రయివేట్ ఆస్పత్రికివెళ్లి డబ్బులు వృథా చేసుకోవద్దన్నారు. ప్రభుత్వాస్పత్రులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ చందమల్ల జయబాబు,వైస్‌చైర్మెన్ చల్లా శ్రీలతరెడ్డి,ఎంపీపీ జ్యోతి,మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, వ్యవసాయ కమిటీ చైర్మెన్ నాగండ్ల శ్రీధర్‌బాబు,వైస్‌ఎంపీపీ తాళ్లూరి లక్ష్మీనారాయణ, జిల్లా వైద్య అధికారులు,హుజూర్‌నగర్ ఆర్డీఓ వెంకారెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ సరిత,ఎంపీడీఓ శంకరయ్య, గ్రంథాలయ చైర్మెన్ గుర్రం మార్కండేయ, బీఆర్ఎస్ నాయకులుచిత్తలూరి సైదులు, వల్లంశెట్ల రమేష్ బాబు, నత్యనారాయణరెడ్డి, ఆకారవు వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలి



- మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ.రమణాచారి

నవతెలంగాణ-నల్లగొండ

కాలనీలలో నెల కొన్న నీటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ.రమణచారి సంబంధితశాఖ అధికారులు, సిబ్బందికి సూచించారు. శుక్రవారం వార్డ్ వాచ్ కార్యక్రమంలో భాగంగా నల్లగొండ పట్టణంలోని 8, 9 వార్డుల్లో పర్యటించి వార్డులలో నెలకొన్న సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కాలనీవాసులు తాగునీటి సమస్య, డ్రెయినేజీ, బోర్ వెల్, పైప్ లైన్‌ల సమస్య ఉందని కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలలో నెలకొన్న అన్ని సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అవసరమైతే రెండు లక్షల రూపాయలు ఖర్చు చేసైనా పైపులైన్లు, బోర్వెల్‌లకు మరమ్మత్తులు చేయించాలని అన్నారు. డ్రైనేజీ సమస్యలను కూడా పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డ్ కౌన్సిలర్ పిల్లి రామరాజు యాదవ్, మున్సిపల్ ఈఈ రాములు, డీఈ వెంకన్న, ఏఈలు దిలీప్, రవీందర్, ప్రవీణ్, ఏసీపీ నాగిరెడ్డి, ఎస్సై శంకర్, హరితహారం, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయానికి అడ్డంగా ప్రహరీ గోడ కూల్చివేసిన పాలకవర్గం



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

పట్టణంలో ఉన్న మున్సిపల్ స్థలంలోనే తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కార్యాలయానికి అడ్డంగా లీజుకు తీసుకున్న వ్యక్తులు ప్రహరీ గోడ నిర్మించడం కలకలం రేపింది .ఆరేండ్ల లీజు అయిపోయిన మళ్లీ కోర్టుకు పోయి మున్సిపాలిటీని ఇబ్బందులు పెట్టడంతో పాటు నూతన కార్యాలయానికి అడ్డంగా ప్రహరీ గోడను నిర్మించడాన్ని పాలకవర్గం తప్పుగా భావించింది.వెంటనే శుక్రవారం మున్సిపల్ పాలకవర్గం రంగంలోకి దిగి అడ్డంగా పెట్టిన ప్రహరీ గోడను సిబ్బందితో కలిసి కూల్చివేశారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ తోపాటు పాలకవర్గం సభ్యులు మాట్లాడుతూ మున్సిపల్ స్థలంలోనే కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకుంటే దానికి కూడా కొంతమంది అడ్డుపడడం విడ్డూరంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో మున్సిపల్ స్థలంను మొత్తం తమ ఆధీనంలోకి తీసుకుంటామని వివరించారు. ఇప్పటికే తాత్కాలిక కార్యాలయంతో నాలుగు గదులు ఏర్పాటు చేశామని మరో కొన్ని రోజుల్లో మూడు గదులు కూడా స్వాధీనం చేసుకొని సిబ్బంది కేటాయిస్తామని తెలిపారు.

వేతనాలు పెంచే వరకు పోరాటం ఆగదు

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-నాంపల్లి



ఐకేపీ వీవోఏ ఉద్యోగుల వేతనాలు పెంచే వరకు పోరాటం ఆగదని, పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నాంపల్లిలో శుక్రవారం 40వ రోజు సమ్మె చేస్తున్న వీవోఏల సమ్మె శిబిరాన్ని ఆయన శుక్రవారం సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో 18 వేల మంది వీవోఏ లు 40 లక్షల డ్వాక్రా సంఘాల మహిళలను సామాజికంగా ఆర్థికంగా ముందు తీసుకుపోవడంలో గొప్ప పాత్ర నిర్వహిస్తున్నారన్నారు. కనీస వేతనం26 వేలు, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తింపు, అర్హత గల వారిని సిసిలుగా నియమించుట, గుర్తింపు కార్డులు, ప్రమాద బీమా ఇవి ఏవి ప్రభుత్వానికి అమలు చేయడానికి అలవికానివి కూడా కాదని అయినా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వం సమ్మె పట్ల కాలయాపన ఇలాగనే కొనసాగితే ఈనెల 29న సెర్ప్ సీఈఓ ముట్టడి ఆ తర్వాత సమ్మె మరింత సమరశీలంగా మారుతుందని హెచ్చరించారు. ఆడబిడ్డలు తమ తోటి ఉద్యోగులు హక్కుల కోసం పోరాడుతుంటే సీసీలు, ఏపీఎంలు వేధింపులకు గురి చేయడం మంచిది కాదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిక్షపమ్మ, వసుమతి, భవాని, కళమ్మ, చంద్రకళ, వెంకటమ్మ, కవిత, యాదమ్మ, పుష్పలత, సుజాత పద్మావతి, సైదమ్మ, జ్యోతి, మస్తాన్ బేగం, సంతోష, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరిలో బంద్ విజయవంతం

నవతెలంగాణ-తిరుమలగిరి



దళితబంధులో జరిగిన అవినీతిని ప్రశ్నించినందుకు మూడు రోజుల కింద తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టిన అఖిలపక్ష నాయకుల అక్రమ అరెస్టులను నిరసిస్తూ అఖిలపక్షకమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన తిరుమలగిరి బంద్ విజయవంతమైంది. బంద్ సందర్భంగా ఉదయం 8 గంటల నుండి అఖిలపక్ష పార్టీలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ, ఎమ్మార్పీఎస్, వైఎస్ఆర్‌టీపీ,బహుజన సమాజ్ పార్టీ, సీపీయూఎస్ఐ, తదితర కార్యకర్తలు పట్టణబంద్ నిర్వహించాలని కోరుతూ స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. తిరుమలగిరిలో అఖిలపక్ష బంద్ సందర్భంగా వ్యాపారస్తులు తమ వాణిజ్య సంస్థలను స్వచ్ఛందంగా మూసివేశారు. ఈ సందర్భంగా అధికార పార్టీకి చెందిన కొంతమంది వ్యక్తులు బందును విఫలం చేయాలని ఉద్దేశంతో బలవంతంగా కొన్ని షాపులను తెరిపించారు. అయినా ఆ వ్యాపారులు మళ్లీ తమ దుకాణాలను మూసివేశారు. దీంతో అధికార పార్టీ నాయకులు వేసిన ఎత్తుగడ ఫలించలేదు. ఈ సందర్భంగా పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన వారిలో కాంగ్రెస్‌మండల కమిటీ అధ్యక్షుడు ఎలిసోజ్ నరేష్, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కందుకూరు సోమన్న, కందుకూరు శ్రీను, బీజేపీ జిల్లా నాయకులు దీనదయాల్, బహుజన సమాజ్ పార్టీ మండలశాఖ అధ్యక్షులు మల్లెపాక కృష్ణ, కొండసోమయ్య, మూలవెంకన్న, ఎంపీటీసీ జిమ్మిలాల్,భాస్కర్‌నాయక్ ఉన్నారు.తిరుమలగిరి పట్టణ బంద్‌కు ఇద్దరు సీఐలు,10 మందిఎస్సైలు, 50 మంది కానిస్టేబుళ్లతో పాటు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాగారం సీఐ రాజేష్‌నాయక్‌తో పాటు తిరుమలగిరి శివకుమార్, తుంగతుర్తి ఎస్ఐ డానియల్‌తో పాటు పలువురు ఎస్సైలు బందోబస్తులో పాల్గొన్నారు.

నేడు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నేడు ఉదయం 10.30 గంటలకు జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్టు జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఎస్. ప్రేమ్ కరణ్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గౌరవ సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలతో సకాలంలో హాజరు కావాలని పేర్కొన్నారు.

ఎమ్మెల్యేకు పంచాయతీ కార్యదర్శులు సన్మానం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్దీకరించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం నార్కట్‌పల్లి క్యాంపు కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యని మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు నరేష్ యాదవ్, గీతాంజలి, వెంకన్న, స్వరూప పాల్గొన్నారు.

ఎంజీ యూనివర్సిటీకి న్యాక్ బృందం అభినందనలు

- జాతీయ సేవా పథకం, స్పోర్ట్స్ బోర్డ్, పురోగతి బేష్
- సమాజ ఉన్నతికి విశ్వవిద్యాలయాలు కృషి చేయాలి
- నేషనల్ అసెస్మెంట్ అక్రిడిషన్ కౌన్సిల్ చైర్మెన్ డాక్టర్ కృష్ణన్ భాస్కర్
- నిష్క్రమణ సమావేశంలో నాక్ బృందం సభ్యులకు సన్మానం



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మూడు రోజుల ఆద్యంతం ఉత్సాహంగా, ఉత్కంఠంగా సాగిన నేషనల్ అసెస్మెంట్ అక్రిడిషన్ కౌన్సిల్ సభ్యుల పరిశీలన కార్యక్రమం శుక్రవారం విజయవంతంగా ముగిసింది. నిష్క్రమణ సమావేశంలో చైర్మెన్ డాక్టర్ కృష్ణన్ భాస్కర్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన విశ్వవిద్యాలయాలు సైతం మెరుగైన ప్రతిభను కనపరచడం అభినందనీయమని హర్షం వ్యక్తం చేశారు. విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్సలర్ ఆచార్య గోపాల్‌రెడ్డి నాయకత్వంతో పాటు సుశిక్షితులైన, అంకిత భావంగల సిబ్బంది పనిచేయడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలోని ప్రముఖ యూనివర్సిటీలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఒకటిగా ఉంటుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. గాంధీ విశ్వవిద్యాలయం ఇచ్చిన ఆతిథ్యం తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించిందని కీర్తించారు. ఈ పర్యటనలో ప్రతి ఒక్క శాఖను క్షుణ్ణంగా పరిశీలించే అవకాశం తమకు దక్కిందని, నిధుల కొరత, కాంట్రాక్టు వ్యవస్థలో పనిచేస్తున్న సిబ్బంది లాంటి తదితర సమస్యలు కొన్ని ఉన్నప్పటికీ మెరుగైన ప్రతిభను కనపరచడం శుభ సూచకమని అన్నారు.

సమాజ ఉన్నతికి విశ్వవిద్యాలయాలు కృషి చేయాలి నేషనల్ అసెస్మెంట్ అక్రిడిషన్ కౌన్సిల్ చైర్మెన్ డాక్టర్ కృష్ణన్ భాస్కర్

సమాజ ఉన్నతికి విశ్వవిద్యాలయాలు కృషి చేయాలని నేషనల్ అసెస్మెంట్ అక్రిడిషన్ కౌన్సిల్ చైర్మెన్ డాక్టర్ కృష్ణన్ భాస్కర్ పేర్కొన్నారు. విశ్వవిద్యాలయం ఐదు సంవత్సరాల పనితీరును అంచనా వేసి గ్రేడింగ్ ఇచ్చేందుకు మూడు రోజుల పాటు సాగిన న్యాక్ బృందం పరిశీలన ముగింపు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్ఫూర్తిదాయకమైన నాయకత్వంతో పాటు సుశిక్షితులైన, అంకిత భావంగల సిబ్బంది వ్యవస్థ నిర్మాణానికి అవసరమన్నారు. మహాత్మా 90 శాతానికి మించి పేదరికం, అట్టడుగు వర్గాల నుంచి విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడం మంచి పరిణామం అన్నారు. విద్యార్థులు పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులతో జరిగిన సమావేశం సంతృప్తికరంగా సాగిందని తెలియపరిచారు. ఈ మూడు రోజుల పర్యటనలో ఉన్నత విద్యా మండలి అధికారులు, పూర్వ ఉపకులపతులు రిజిస్ట్రార్లు సైతం విచ్చేసి సంస్థ పురోగతిని వివరించడం, వారికి సంస్థ పట్ల ఉన్న మక్కువ ప్రేమకు నిదర్శనమని పేర్కొన్నారు.

జాతీయ సేవా పథకం, స్పోర్ట్స్ బోర్డ్, పురోగతి బేష్

జాతీయ సేవా పథకం, స్పోర్ట్స్ బోర్డ్, జాతీయస్థాయిలో విద్యార్థులు రాణించే విధంగా పురోగతి సాధించడం బేష్ అని కితాబిచ్చారు. జాతీయ సేవా పథకం, స్పోర్ట్స్ బోర్డ్, బయోటెక్నాలజీ, బిజినెస్ మేనేజ్మెంట్, తదితర విభాగాలు మరిన్ని మెరుగైన పరిశోధనలు ప్రాజెక్టులు సాధించే మంచి అవకాశాలు ఉన్నాయని అన్నారు. ప్రతి ఒక్క అధ్యాపకులు విద్యార్థులకు స్ఫూర్తివంతంగా నిలిచి మంచి పౌరులను దేశానికి అందించాలని సూచించారు. ముమ్ముందు ప్రతి ఒక్క భాగస్వామి శ్రమించి మెరుగైన ఫలితాల కోసం కృషి చేయాలని సూచించారు. ప్రతి ఒక్క విభాగం సమాజం విసురుతున్న సవాళ్లను పరిశోధనలగా మార్చాలని సూచించారు.

నాక్ బృందం సభ్యులకు సన్మానం

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో మూడు రోజులుగా న్యాక్ పరిశీలన ఉత్సాహంగా కొనసాగి శుక్రవారం ము గింపు సమావేశంలో నేషనల్ అసెస్మెంట్ అక్రిడేషన్ కౌన్సిల్



సభ్యులు.అధ్యక్షులు డాక్టర్ కృష్ణన్ భాస్కర్, సభ్యులు డాక్టర్ అమితా రాణి కోఆర్డినేటర్, డాక్టర్ కేబీ.చంద్రిక, డాక్టర్ కుర్షిద అహ్మద్ బట్, డాక్టర్ నవదీప్ గోయల్ బృందంకు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి తెలంగాణ సంస్కృతికి నిదర్శనమైన పోచంపల్లి శాలువులతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యుల సహకారాన్ని, సిబ్బంది సహకారాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య తుమ్మ కృష్ణారావు, ఓఎస్‌డీ ఆచార్య అల్వాల రవి, ఐక్యూ ఏసీ డైరెక్టర్ డాక్టర్ కవిత శ్రీదేవి, సమన్వయకర్త డాక్టర్ లక్ష్మీప్రభ, పాలకమండలి సభ్యులు ఆడిట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ కొప్పుల అంజిరెడ్డి, మేనేజ్మెంట్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆకుల రవి, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ మిర్యాల రమేష్, హాస్టల్స్ డైరెక్టర్ డాక్టర్ ప్రేమ్ సాగర్, జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్ డాక్టర్ మద్దిలేటి, స్పోర్ట్స్ డైరెక్టర్ డాక్టర్ ఉపేందర్ రెడ్డి, కళాశాలల ప్రిన్సిపాల్ లు ఆచార్య అన్నపూర్ణ, ఆచార్య రేఖ, డాక్టర్ కే.అరుణప్రియ, ఆచార్య బీ. సరిత, ఆచార్య యాదవరెడ్డి, ఇతర బోధన బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రుల పర్యటనలో అపశృతి

- కార్యకర్తను ఢీకొట్టిన ఎమ్మెల్యే కారు
- పట్టించుకోకుండా పోయిన ఎమ్మెల్యే
- బాధితున్ని ఏరియా ఆస్పత్రిలో చేర్పించిన స్థానికులు
- నాయకులు తీరుతో కార్యకర్తల్లో ఆగ్రహం

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడలో శుక్రవారం జరిగిన మంత్రుల పర్యటనలు అపశృతి నెలకొంది. స్థానిక ఏరియా ఆస్పత్రిలో సుమారు 14 కోట్లతో నిర్మిస్తున్న ఆస్పత్రి నూతన భవనానికి శంకుస్థాపన చేసినందుకు ఆర్థిక , వైద్య ఆరోగ్యశాఖ, విద్యుత్‌శాఖ మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిలు హాజరైనారు. ఏరియా ఆస్పత్రిలో శంకుస్థాపన కార్యక్రమం ముగించుకుని తిరిగి వెళుతుండగా దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ నాయక్ కారు కార్యకర్తను ఢీకొట్టింది. శంకుస్థాపన కార్యక్రమం చూసేందుకు వచ్చిన మిర్యాలగూడ మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన సైదులు నడుచుకుంటూ వెళుతుండగా కార్యక్రమం ముగించుకుని తిరిగి వెళుతున్న ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ కారు కార్యకర్త సైదులు కాలు పైనుంచి వెళ్ళింది. దీంతో కార్యకర్త అక్కడే పడిపోయాడు. సంఘటన జరిగినట్టు తెలిసినప్పటికీ కార్యకర్తను పట్టించుకోకుండా ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ అలాగే వెళ్ళిపోయాడు. దీంతో అక్కడే ఉన్న స్థానికులు బాధితున్ని సైదులను ఏరియా ఆస్పత్రిలో చేర్పించి ప్రాథమిక చికిత్స అందించారు. కార్యకర్తను ఢీ కొట్టి పట్టించుకోకుండా వెళ్లిన ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పై కార్యకర్తలు, పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కార్యకర్తలనే పట్టించుకోలేని నాయకులు ప్రజలను ఏమి పట్టించుకుంటారని చెవులు కొరుకుంటున్నారు.



హరీశ్‌రావు శాఖ మార్చిన భాస్కరరావు ఆత్మీయ సమ్మేళనంలో నవ్వులు

ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు శాఖను ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు మార్చారు. శుక్రవారం మిర్యాలగూడలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో హరీశ్‌రావు మాట్లాడే ముందు భాస్కర్‌రావు మాట్లాడారు. కొన్ని సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరగా అదే విధంగా నిధులు మంజూరు చేయాలని కోరారు. విద్యుత్‌శాఖ మంత్రి హరీశ్‌రావు మాట్లాడతారని చెప్పగా అప్పుడే మైక్ అందుకున్న మంత్రి హరీశ్‌రావు నా శాఖనే మార్చేశావు అంటూ చిరునవ్వు నవ్వారు. దీంతో సభలో ఉన్న ప్రజలందరూ ఒక్కసారిగా నవ్వడంతో సభ ప్రాంగణం అంతా నవ్వులు పువ్వులుగా మారింది. తప్పు తెలుసుకున్న భాస్కర్‌రావు ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు మాట్లాడతారని చెప్పి తన తప్పును సరి చేసుకున్నారు.

ఫార్మా కంపెనీ అనుమతులు రద్దు చేయాలి

- జూన్ 2 తర్వాత ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్

నవతెలంగాణ-మునుగోడు



పచ్చని పల్లెలను, ప్రజలను పీల్చి పిప్పి చేసి కాలుష్యాన్ని వెదజల్లీ ప్రజల జీవితాలతో చెలగాటమాడి ప్రజలు జీవించే హక్కును కాలరాసేటువంటి ఫార్మా కంపెనీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే రద్దు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని కిష్టాపురంలో ఫార్మా కంపెనీలకు ప్రభుత్వం ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో, ఫార్మా వ్యతిరేక పోరాట కమిటీ నేతృత్వంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షలు 36వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ దీక్షలో పాల్గొని మాట్లాడారు. గత రెండు నెలలుగా కిష్టాపురం గ్రామ శివారులో ఏర్పాటు చేసేటటువంటి ఫార్మా కంపెనీ అనుమతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజలు శాంతియుతంగా దీక్షలు చేస్తుంటే ప్రభుత్వాలు కనీసం స్పందించకపోవడం చాలా బాధాకరమన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల హక్కుల కోసం పోరాడితే ప్రభుత్వం పిలిసి చర్చించే బాధ్యత ఉందని, కానీ ప్రజలు చేస్తున్న పోరాటాలను గౌరవించకుండా వారితో చర్చించకుండా ఫార్మా కంపెనీలను రద్దు చేస్తామని స్పష్టమైన హామీ ప్రకటించకుండా ప్రభుత్వాలు తత్సారం చేస్తున్నాయని ఆరోపించారు. జూన్ 2వ తేదీ తర్వాత మునుగోడు నియోజకవర్గంలోని ఏడు మండల కేంద్రాల్లో ఫార్మా కంపెనీలకు వ్యతిరేకంగా ఫార్మా కంపెనీ వద్దు... పకృతి ముద్దు...అనే నినాదంతో పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికైన ప్రభుత్వాలు స్పందించి కంపెనీ అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షాల నాయకులు ఫార్మా వ్యతిరేక కమిటీ అధ్యక్షులు, ఎంపీటీసీ భీమనపల్లి సైదులు, ఫార్మా వ్యతిరేక కమిటీ గ్రామ అధ్యక్షులు నందపాటి వెంకన్న, గ్రామ ఉపాధ్యక్షులు మునుకుంట్ల పరమేష్, గ్రామ కమిటీ కార్యదర్శి బోయ లక్ష్మణ్, వార్డ్ మెంబర్ మునుకుంట్ల భూపాల్, నరసింహ, కిష్టయ్య, యాదయ్య, అంజయ్య, శంకరయ్య, నరసింహ చారి, శేఖర్, లింగస్వామి, రాములు, వాసు,జాల బచ్చి ప్రసాద్ ,వెంకటాచారి, వెంకటేశ్ ,బాబు ,కందుల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన మంత్రులు


నవతెలంగాణ-వేములపల్లి



మండల కేంద్రంలోని నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు, విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. మండల కేంద్రంలో 16 లక్షల ఉపాధి హామీ పథకం నిధులతో భవనాన్ని నిర్మించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రులకు బీఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. పూల మాలలు, శాలువాలతో వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విచ్చేసిన మంత్రులకు మత్స్యశాఖ, గ్రామపంచాయతీ సిబ్బంది, వీఏవోలు తమ సమస్యలు పరిష్కరించాలంటూ వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రులను ఘనంగా పూలమాలుతో సత్కరించారు.

మంత్రికి ఆరోగ్య శ్రీ సిబ్బంది వినతి

నవతెలంగాణ-మిర్యాలగూడ



వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావుకు తెలంగాణ ఆరోగ్యశ్రీ సిబ్బంది శుక్రవారం ఏరియా హాస్పిటల్‌లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా పీహెచ్సీల్లో విధులు నిర్వహించిన ఆరోగ్య మిత్రులను తిరిగి పీహెచ్సీల్లో నియమించాలని, ఆరోగ్య మిత్రులకు డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్లుగా క్యాడర్ కల్పించాలని, కనీస వేతనం 28,000 అందించడంతోపాటు టీఏ, డీఏ కల్పించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో పేరెల్లి శేఖర్, ఇందిరా, రాణి, బషీర్, సుజాత, సుధాకర్, సాలయ్య, జుబేదా, సునీత, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి హరీశ్‌రావును కలిసిన ఎమ్మెల్యే చిరుమర్తి

నవతెలంగాణ-నకిరేకల్



తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖమాత్యులు తన్నీరు హరీశ్‌రావును నకిరేకల్ ఎమ్మెల్యే చిరు మర్తి లింగయ్య కలిశారు. మంత్రి హరీశ్‌రావు శుక్రవారం నల్లగొండ జిల్లా పర్యటనలో భాగంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే చిరుమర్తి కలిసి నకిరేకల్ నియోజకవర్గంలోని పలు పెండింగ్ పనుల గురించి వివరించారు. రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి భవనం శిథిలావస్థలో ఉన్నదని, నూతన భవనానికి నిధులు మంజూరు చేసి వంద పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చెయ్యాలని మంత్రిని కోరారు.

చార్ ధామ్ యాత్రలో తక్కెళ్లపాడు వాసి మృతి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

చార్ధామ్ యాత్రలో భాగంగా కేదార్నాథ్ వెళ్తుండగా శ్వాస ఆడక తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన చౌగాని జీడికల్లు (63) గ్రామస్తులు నలుగురితో కలిసి చార్ ధామ్ యాత్రకు వెళ్ళాడు. ఈ యాత్రలో భాగంగా కేదార్నాథ్ వెళుతుండగా మార్గమధ్యంలో శ్వాస సక్రమంగా అందకపోవడంతో చనిపోయాడు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. మృతదేహాన్ని స్వగ్రామానికి రప్పించేందుకు స్థానిక సర్పంచ్ బిక్షం గౌడ్ ఎమ్మెల్యే భాస్కరరావు ద్వారా ప్రయత్నాలు చేస్తున్నారు.


రాజీవ్ గాంధీ ఆన్ లైన్ క్విజ్ పోటీల్లో పాల్గొనాలి

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గంలోని యువతీ, యువకులు రాజీక్ గాంధీ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్‌లో పాల్గొని తమ మేధస్సును పెంపొందించుకోవాలని మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ ఆన్‌లైన్ క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నకిరేకల్ నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో యువతీ యువకులు పాల్గొనాలని కోరారు. 60 నిమిషాల్లో 60 ప్రశ్నలు ఉంటాయని, యువతీ యువకులు 7661899899 నెంబర్ కు ఫోన్ చేసి దరఖాస్తు చేసుకొని రిఫెరల్ కోడ్ 1300 సంఖ్యని ఎంటర్ చేయాలని సూచించారు.

ఇండ్ల స్థలాలు ఇవ్వాలని టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో మంత్రులకు వినతి

నవతెలంగాణ-వేములపల్లి



మండల కేంద్రంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని టిడబ్ల్యూజేఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు, విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్ రెడ్డిలకు శుక్రవారం అందజేశారు. మండల కేంద్రంలోని నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవానికి వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలో పనిచేస్తున్న పాత్రికేయులందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని వినతి పత్రం అందజేయడంతో స్పందించిన మంత్రులు స్థానిక ఎమ్మెల్యే ద్వారా ఇండ్ల స్థలాలు, ఇండ్లు నిర్మించేందుకు కృషి చేస్తానని హామీలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ మండల అధ్యక్ష్య, కార్యదర్శులు పోతురాజు నాగయ్య, పరిశనబోయిన సైదులు, ఆంజనేయులు, హరి, రేగూరి రాము, నరేష్, రమేష్ ,వై సైదులు, కిరణ్, నాగరాజు, రమేష్, పుట్టల నాగయ్య డీ. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పాలెంలో గ్రంథాలయం నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని పాలెం గ్రామంలో నూతన గ్రంథాలయ నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర గొర్రెలు మేకల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యసభ సభ్యులు డాక్టర్ కేశవరావు 10 లక్షల నిధులతో గ్రంథాలయ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బెల్లి యాదయ్య, సర్పంచ్ ఏకుల కవిత విజయ్ కుమార్, ఉప సర్పంచ్ మల్లారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ తాటిపాముల లింగయ్య, బొబ్బలి యాదగిరి, స్థానికులు ప్రద్యుమ్నాచారి, తాటిచెట్టు శ్రీనివాస్, చేగోని యాదగిరి, నోముల కేశవరాజు, బొంకూరి బిక్షం, ట్రస్ట్ సభ్యులు నోముల మనోహర్, మాజీ ఎంపీటీసీలు మాచర్ల స్వామి, నాగిళ్ల వెంకటయ్య పాల్గొన్నారు.

ట్రాక్టర్ కింద పడి బాలుడు మృతి

నవతెలంగాణ-నల్లగొండ



దూకి దున్నుతుండంగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కిందపడి బాలుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం నల్లగొండ మండలంలోని దోమలపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. రూరల్ ఎస్సై కంచర్ల భాస్కర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. దోమలపల్లి గ్రామానికి చెందిన ఉడుత నరసింహకు ట్రాక్టర్ ఉంది. ఆయన వ్యవసాయ భూములను ఎకరానికి కొంత రుసుముతో అద్దెకు దుక్కి దున్నేవారు. ఇటీవల నరసింహకు కిడ్నీలో రాళ్లు రావడంతో ఆస్పత్రిలో చేరి ఆపరేషన్ చేసుకున్నాడు. భూమి దుక్కి దున్నడానికి తండ్రి ఒప్పుకున్న భూమిని మాట తీయలేక కుమారుడు ఉడుత జీవన్(14) ఆరవ తరగతి చదువుతున్నాడు. శుక్రవారం అదే గ్రామానికి చెందిన అంబటి వెంకటయ్య భూమిలోకి వెళ్లి ట్రాక్టర్ దున్నుతున్నాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు జీవన్ ట్రాక్టర్ కిందపడి మృతి చెందాడు. ఇది గమనించిన భూమి యజమాని కుమారుని తల్లిదండ్రులకు సమాచారం అందించారు. మృతిని తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని బాలుడి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు. దీంతో దోమలపల్లిలో విషాదఛాయలు అమ్ముకున్నాయి.

డెమో రవిశంకర్ అవినీతిపై విచారణ

- డీఎంహెచ్వోకు ఫిర్యాదు చేసిన గైనకాలజిస్టులు
- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వైనం

నవతెలంగాణ-నల్లగొండ

జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయంలో డెమో రవిశంకర్ అక్రమ వసూళ్లు, అవినీతిపై ఫిర్యాదులు వెల్లువెత్తాయి. నల్లగొండ జిల్లా కేంద్రంతో పాటు దేవరకొండ, మిర్యాలగూడ ప్రాంతాలలో ప్రయివేట్ హాస్పిటల్స్, స్కానింగ్ సెంటర్ నిర్వాహకులను బెదిరించి లక్షల్లో డబ్బులు వసూలు చేస్తున్నాడు. డబ్బులు ఇవ్వని హాస్పిటల్, స్కానింగ్ సెంటర్లను టార్గెట్ చేస్తూ ఏదో ఒక సాకు చూపి ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. ఇదే నేపంతో జిల్లా వ్యాప్తంగా కొన్ని హాస్పిటల్స్‌ను సీజ్ చేయించారు. దీంతో గైనకాలజిస్టులు డెమో రవిశంకర్ అక్రమ వసూళ్లపై ఇటీవల డీఎంహెచ్‌ఓను కలిసి ఫిర్యాదు చేశారు. డెమోపై వచ్చిన ఆరోపణలు, ఫిర్యాదులపై డిప్యూటీ డీఎంహెచ్ఓ వేణుగోపాల్‌రెడ్డిని విచారణ అధికారిగా నియమించారు. బుధవారం ఐఎంఏ హాల్ విచారణాధికారి డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి గైనకాలజిస్టులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు ఎప్పుడెప్పుడు ఎంత డిమాండ్ చేశారు...ఎంత వసూలు చేశాడో వివరంగా చెప్పారు. ప్రతిదీ అయన నోట్ చేసుకున్నారు. ఇంతకు ముందు కూడ డెమో రవిశంకర్ అవినీతి, అక్రమాలపై వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు, హెల్త్ సెక్రటరీకి ఫిర్యాదు అందడంతో ఎంక్వైరీకి ఆదేశించినట్టు సమాచారం.

ఆపదలో... ఆపన్న హస్తం

- సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న బుసిరెడ్డి ఫౌండేషన్
- ఆర్థిక సాయం చేసి ఆదర్శంగా నిలుస్తున్న పాండు రంగారెడ్డి

నవతెలంగాణ-పెద్దవూర



తిరుమలగిరి సాగర్ మండలం కొంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వైష్ణవి కన్ స్ట్రక్షన్స్ చైర్మెన్ బుసిరెడ్డి పాండు రంగారెడ్డి తన ఫౌండేషన్ ద్వారా అనాదలకు వికలాంగులకు, వృద్ధులకు, వివిధ రుగ్మతలతో బాధపడుతున్న బాధితులకు నేను అండగా ఉన్నానంటూ ముందుకు వచ్చి ఆపన్న -హస్తం అందిస్తున్నారు. పెద్దవూర ఎంపీపీ చెన్ను అనురాధ సుందర్‌రెడ్డి, తిరుమలగిరి సాగర్ వైస్ ఎంపీపి యడవల్లి దిలీప్‌రెడ్డి, యువ నాయకులు వాసికర్ల వినయ్‌రెడ్డి సహకారంతో శుక్రవారం మండలంలోని పెద్దవూర, సంగారం, బట్టుగూడెం, గ్రామాల్లో వికలాంగులకు, పేదలకు ఒక్కొక్కరికి 10 వేల ఆర్థిక సాయం అందజేశారు. పెద్దవూర పంచాయతీలో ఊరేమధు, సంగారం గ్రామానికి చెందిన ఈదమ్మ, ఈదులగూడెం గ్రామానికి చెందిన అమరోజు లింగయ్య, దంతోజు వెంకన్న ఒక్కొక్కరికి 10 వేల చొప్పున 40 వేలు, బట్టుగూడెం గ్రామంలో చెన్ను వాసురెడ్డి, దండెం సైదులు, రామచంద్రమ్మ ఒక్కరికి 10 వేలు, గాలివెంకటమ్మకు 15వేలు మొత్తం 85,000 ఆర్థిక సాయం బూసిరెడ్డి ఫౌండేషన్ ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా పాండురంగారెడ్డి మాట్లాడుతూ పేదలకు, ఆపదలో ఉన్నవారికి సాయం అందించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలోసర్పంచులు నడ్డి లింగయ్య, చామకూరి చిన లింగారెడ్డి, సుంకిరెడ్డి ప్రభావతి సంజీవరెడ్డి, బాణావత్ శంకర్, జిల్లా నాయకులు రమావత్ రవినాయక్, ఎంపీటీసీ పులిమాల కృష్ణారావు, మిట్టపల్లి శ్రీనివాస్, ఉప సర్పంచ్ మట్టపల్లి ప్రదీప్‌రెడ్డి, బుర్రి రాంరెడ్డి పాల్గొన్నారు.

మంచితనానికి మరు పేరు నాగేశ్వర్‌రావు

నవతెలంగాణ-మిర్యాలగూడ



మంచితనానికి మారు పేరు ఏఎస్ఐ నాగేశ్వర్‌రావు అని డీఎస్పీ మొగులయ్య అన్నారు. పొక్కుల నాగేశ్వరరావు రిటైర్డ్ ఏఎస్ఐ దశదిన కర్మకు హాజరై మాట్లాడారు. స్నేహానికి మంచితనానికి మారుపేరుగా ఉద్యోగరీత్యా అధికారుల నుండి ప్రజల నుండి మన్ననలు పొందారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల ఉద్యోగుల సంక్షేమ సంఘం డివిజన్ అధ్యక్షులు మాడుగుల శ్రీనివాస్, నాగేశ్వర్‌రావు కుమారుడు పొక్కుల పవన్ కుమార్, ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బాబురావు, ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు గుడిపాటి శ్రీరాములు, పేరపాక కృష్ణ, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు అంబటి సోమన్న, సామాజిక ఉద్యమ నాయకులు పోలేపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

పట్టణ ప్రగతి పనుల పరిశీలన

నవతెలంగాణ-కోదాడరూరల్

పురపాలక సంఘం పరిధిలోని 31వ వార్డులో జరుగుతున్న పట్టణ ప్రగతి పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణ ప్రగతిలో భాగంగా పట్టణంలోని అన్నివార్డులలో మౌలిక సదుపాయాల కల్పన, పరిశుభ్రత, పచ్చదనంతో పట్టణం వెల్లివిరిసేలా చర్యలు చేపట్టామన్నారు. రోడ్లు, డ్రయి నేజీల నిర్వహణ, సీజనల్ వ్యాధులపై ముందస్తు జాగ్ర త్తలు, నివారణా చర్యలు తీసుకుంటామని సూచిం చారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తిపిరిశెట్టి సుశీలరాజు, వార్డుఅధికారి తనీష్,అధికారులు పాల్గొన్నారు.



రాగిజావ,కూల్‌వాటర్ పంపిణీ

నవతెలంగాణ-తిరుమలగిరి



మండలకేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం దాత రిటైర్డ్ ఈవో మాజీ సీనియర్ జర్నలిస్ట్ లయన్ సంకేపల్లి మహేందర్‌రెడ్డి, వసుధ ల 34వ వివాహ మహోత్సవం సందర్భంగా వృద్ధులకు, ప్రయాణికులకు,స్థానిక ప్రజానీకానికి, దాహార్తి కోసం న్యూట్రిషన్ రాగి జావ, కూల్‌వాటర్‌ను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జలగం రామచంద్రన్‌గౌడ్, కార్యదర్శి అయిత శ్రీనివాస్, ట్రెజరర్ డాక్టర్ సురేష్‌కుమార్,క్లబ్ సభ్యులు వెంకటేశ్వర్లు, నవీన్ కృష్ణమాచారి,సోమేష్, లక్ష్మణ్, సీఐ రాజేందర్, తిరుమలగిరి, తుంగతుర్తి, అర్వపల్లి, నాగారం, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.



కంపోస్టు తయారీతో ఆదాయం పెంచాలి

- డీపీఓ ఆకస్మికతనిఖీ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

కంపోస్టు తయారితో ఆదాయం పెంచాలని జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య అన్నారు.మండలపరిధిలోని అనంతారం గ్రామపంచాయతీని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా గ్రీన్ ఫ్రైడే సందర్భంగా చెట్లకు నీరుపోయడం, చెట్లకు పాదులు చేయడాన్ని పరిశీలించారు.అనంతరం నర్సరీని, శ్మశానవాటిక, పల్లెప్రకృతివనాలలో పెంచిన మొక్కలను పరిశీలించారు.గ్రామంలో రోజువారిగా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ డి.నరేష్, ఏపీఓ రవి, సర్పంచ్ భైరెడ్డి శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



ఆత్మీయ సమ్మేళన సభను విజయవంతం చేయాలి

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

నవతెలంగాణ-మఠంపల్లి

మండలకేంద్రంలో నేడు జరగనున్న బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనసభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పిలుపునిచ్చారు.శుక్రవారం సభాప్రాంగణాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు.సభకు మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి హాజరుకానున్నారని తెలిపారు.వీరివెంట ఎంపీపీ పార్వతి, జెడ్పీటీసీ జగన్‌నాయక్,గుండాబ్రహ్మారెడ్డి,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య,మండల ఉపాధ్యక్షులు ఇరిగెల వెంకటరెడ్డి,మన్నె విక్కి, హాఫీజ్‌ఖాన్, నరేష్,ధరావత్ నవీన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ప్రమాదవశాత్తు పూరిగుడిసె దగ్ధం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతంతో పూరి గుడిసె దగ్ధమైన ఘటన మండలపరిధిలోని నాగులపహాడ్ గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. బాధితులు, గ్రామస్తుల కథనం ప్రకారం..గ్రామానికి చెందిన పాండు రంగయ్య విద్యుద్ఘాతంతో పూరిగుడిసెలో మంటలు రావడంతో స్థానికులు గమనించి మంటలు ఆపేందుకు ప్రయత్నించినా మంటలు అదుపు కాకపోవడంతో ఫైరింజన్‌కు సమాచారం అందించగా వచ్చే లోపే ఇండ్లంతా కాలిబూడిదైంది. ఈ ప్రమాదంలో గుడిసెలో ఉన్న బట్టలు, బియ్యం, వ్యవసాయ పనిముట్లు, వెండి సామాను పూర్తిగా కాలిపోయింది.ఈఘటనలో సుమారు రూ.2 లక్షల ఆస్తినష్టం వాటిల్లింది.ఈ సందర్భంగా ప్రభుత్వం బాధితున్ని ఆదుకోవాలని సర్పంచ్ రాయిలిలక్ష్మి శ్రీనివాస్, గ్రామపెద్ద కొండ జానకిరాములు విజ్ఞప్తి చేశారు.



వెంకట్‌రెడ్డి సేవలు మరువలేనివి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

సీపీఐ(ఎం) అభ్యున్నతికి పులిచింతల వెంకటరెడ్డి చేసిన సేవలు మరువలేనివని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగారపు పాండు అన్నారు.శుక్రవారం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందిన వెంకటరెడ్డి మృతదేహంపై ఎర్ర జెండా కప్పి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో జిల్లా కమిటీ సభ్యునిగా, రైతుసంఘం రాష్ట్రకమిటీ సభ్యులుగా వివిధ పదవులలో ఆయన పార్టీ కోసం పని చేశారన్నారు.పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం పార్టీ ఇచ్చిన ప్రతి పిలుపులో ముందుండి నడిచారని కొనియాడారు. వెంకటరెడ్డి మరణం పార్టీకి తీరనిలోటన్నారు.ఆయన ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.కాగా పట్టణానికి చెందిన సీపీఐ నాయకులు కూడా మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్‌రెడ్డి, దుగ్గిబ్రహ్మం, వట్టెపు సైదులు, షేక్ యాకుబ్, మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, నాయకులు పాశం వెంకటనారాయణ,పిట్టల నాగేశ్వరరావు, నర్సింగ్ లింగమ్మ, ములకలపల్లి సీతయ్య, తురక వీరయ్య, ఇందిరాల శ్రీను,రేపాకుల మురళి, తుమ్మకొమ్మ యోన, చిన్నం వీరమల్లు, వీరస్వామి, శ్రీను, నర్సయ్య, సాంబయ్య, శీలం వెంకన్న, రేపాకుల వెంకన్న, న్యాయవాది కుక్కడపు బాలకృష్ణ, సీపీఐ నాయకులు పాలకూరి బాబు,ఎల్లావుల రాములు,కంబాల శ్రీను, సూర్యనారాయణ, ఎల్లావుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై మహేశ్‌ను సస్పెండ్ చేయాలి

నవతెలంగాణ-గరిడేపల్లి



డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని సీపీఐ(ఎం) మోతె మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్న వ్యక్తిని గల్లా పట్టుకొని గుంజి లాగి కిందపడిసిన మోతే ఎస్సై మహేష్‌ను సస్పెండ్ చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొలిపాక వంశీకృష్ణ డిమాండ్ చేశారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే ఇదేనా అని ప్రశ్నించారు.ఫ్రెండ్లీ పోలీసింగ్ అర్థం మారుస్తున్న ఎస్ఐ మహేష్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి



నవతెలంగాణ-హుజూర్‌నగర్

వైద్య విధాన పరిషత్ జాయింట్ యాక్షన్ కమిటీ నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని ఏరియాస్పత్రికి వచ్చిన వైద్య విధాన పరిషత్ కమిషనర్ కేవీరమేష్‌కు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ రాష్ట్ర కన్వీనర్ ఎం.సోమమల్లయ్య జేఏసీ రాష్ట్ర కమిటీ సభ్యులు కె.పరాబ్‌కుమార్ మాట్లాడారు.వైద్య విధాన పరిషత్ ఉద్యోగులందరికీ ట్రెజరీల ద్వారా జీతాలు చెల్లించాలన్నారు.వైద్య విధాన పరిషత్‌లోని 19 మెడికల్ కళాశాలలో అబ్‌గ్రేడ్ చేయబడినందున అందులో పనిచేస్తున్న టీవీ వీవీపీ ఉద్యోగులకు కలిపి పోస్టులలో రియల్ స్ట్రక్చర్ చేయాలని కోరారు.ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో పడగల సంఖ్య పెంచాలన్నారు.వైద్య విధాన పరిషత్‌లోకి వచ్చిన వైద్యశాల సిబ్బందిని కేటాయించాలన్నారు. వైద్య విధాన పరిషత్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టర్ సిబ్బంది సర్వీసులను క్రమబద్ధీకరించాలన్నారు. వైద్య విధాన పరిషత్‌లో పనిచేస్తున్న డాక్టర్లకు ఇచ్చిన విధంగా డీఎంఈ పరిధిలో గల మెడికల్ కాలేజీలు,ఆస్పత్రుల్లో పనిచేస్తున్న అన్ని కేటగిరి ఉద్యోగులకు అబ్జర్వేషన్ ఆప్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.317 జీవో అమలుపరుస్తూ లోకల్ కేడర్ నిర్ధారిస్తూ వైద్య విధాన పరిషత్ ఉద్యోగులకు వెంటనే ప్రమోషన్ ఇవ్వాలని కోరారు.వైద్య విధాన పరిషత్‌లో పనిచేస్తున్న పదోన్నతులు లేని కేటగిరి ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని కోరారు.ఎంఎస్‌సీ నర్సింగ్ చేసిన వారికి కళాశాలలో ఖాళీగా ఉన్న లెక్చరర్ ఉద్యోగాలలో భర్తీ చేయాలన్నారు.ఇటీవల కొత్తగా ఉద్యోగంలో చేరిన ఏఎన్ఎంల వలన 20 ఏండ్ల నుండి పనిచేస్తున్న డీఎస్సీ ద్వారా ఉద్యోగం పొందిన ఏఎన్ఎం లను ఉద్యోగం నుండి తీసివేస్తున్నారని కోర్టు సూచన ప్రకారం వీరిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలన్నారు ఈ సమస్యల గురించి ప్రిన్సిపల్ కార్యదర్శి గతంలో ఎన్నో విజ్ఞప్తులు చేసినా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ సమస్యలను జాప్యం లేకుండా పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో జేఏసీ కమిటీ సభ్యులు ఎ.సత్తయ్య, పి.పుష్ప, వెంకటరమణ,జేఏసీ జిల్లా సభ్యులు విజయరాణి, జే బుజ్జి, నాగశేషమ్మ,సునీత, హైమావతి,హేమలత పాల్గొన్నారు.

అఖిలపక్ష నాయకుల ముందస్తు అరెస్టు

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ దళిత నాయకులపై చేసిన అనుచిత వ్యాఖ్యలు, అఖిలపక్ష నాయకుడిపై చేసిన భౌతికదాడికి నిరసనగా శుక్రవారం తిరుమలగిరిలో అఖిలపక్షం నాయకులు తలపెట్టిన పట్టణ బందుకు పోలీసులు అనుమతి నిరాకరించారు.బంద్‌లో పాల్గొనేందుకు వెళ్తున్న అఖిలపక్ష నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి తుంగతుర్తి స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పాల్వాయి పరుశరామ్, బీజేపీ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా మాట్లాడారు.అఖిలపక్షం తలపెట్టిన తిరుమలగిరి బంద్‌లో భాగంగా వెళ్తున్న అఖిలపక్ష నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం హేయమైన చర్య అని అన్నారు.ప్రజాస్వామ్యాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం అపహాస్యం చేస్తోందని విమర్శించారు.ప్రజలు, నాయకులపై దాడులు చేయిస్తున్న ఎమ్మెల్యేకు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. దళితులు, అఖిలపక్షం నాయకులకు ఎమ్మెల్యే భేషరత్‌గా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో టీఎంఆర్పీఎస్ జాతీయ కార్యదర్శి బొజ్జసైదులు, బీజేపీ మండల అధ్యక్షులు గాజులమహేందర్, కాంగ్రెస్‌మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, బీఎస్పీ మండల అధ్యక్షులు నవీన్, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి పాల్వాయి సూరయ్య,సీపీఐ(ఎం) మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్, సారగుండ్ల సిద్దయ్య, పాల్వాయి వెంకన్న, సునీల్, నరేష్,



సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నాగారం: తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా నియోజకవర్గ పరిధిలోని తిరుమలగిరి మండలంలో అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో బంద్‌కు పిలుపునివ్వగా బంధు విజయవంతమైంది.ఈ సందర్భంగా పలువురు నాయకుల్ని అరెస్టు చేసి నాగారం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.అరెస్టయిన వారిలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి దీన్‌దయాల్,బీజేపీ తిరుమలగిరి టౌన్ ప్రెసిడెంట్, వార్డు కౌన్సిలర్ చిర్రబోయిన హన్మంతు, బీజేపీ టౌన్ వైస్‌ప్రెసిడెంట్ మూలవెంకన్న,బీజేపీ గిరిజనమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సంతోష్‌నాయక్,తీపిరెడ్డి సోమిరెడ్డి ఉన్నారు.

సీపీఐ(ఎం) రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్

ఈనెల 28న సూర్యాపేట జిల్లాకేంద్రంలోని సీతారామ ఫంక్షన్‌హాల్‌లో జరిగే సీపీఐ(ఎం) రాజకీయ శిక్షణాతరగతులను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు.శుక్రవారం మండలకేంద్రంలో నిర్వహించిన ఆ పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.కేంద్రంలో అనేక హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని అమలు చేయలేదని విమర్శించారు.దేశంలో ఐక్యంగా ఉన్న హిందూ, ముస్లిం మధ్య వైశ్యామ్యాలను సృష్టిస్తూ ఐక్యత ను దెబ్బతీస్తుందని విమర్శించారు.ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అధికారంలోకొచ్చి 9 ఏండ్లవుతున్నా నిరుద్యోగ యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన అనేక హామీలను నేటికీ అమలు చేయలేదన్నారు.ఈ సమావేశంలో ఆ పార్టీ మండలకార్యదర్శి అవిరేఅప్పయ్య, మండల కమిటీ సభ్యులు సానబోయి ఉపేందర్,నూకలగిరిప్రసాద్‌రెడ్డి, యాతాకుల మల్లయ్య,రాచకొండసైదులు తదితరులు పాల్గొన్నారు.



మట్టిపల్లి సైదులుపై పోలీసుల దాడిని ఖండించండి

నవతెలంగాణ-సూర్యాపేట

మోతె మండలం విభాలాపురం గ్రామంలో అర్హులైన పేదలకు డబుల్ బెడ్లు ఇండ్లు కేటాయించాలని ఆందోళన చేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మట్టిపల్లి సైదులు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గోపాల్‌రెడ్డి, నాయకులు పైన పోలీసులు మూకమ్మడిగా దాడి చేయడాన్ని ప్రజలంతా ఖండించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.శుక్రవారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ సందర్భంగా విభాలాపురం గ్రామంలో లబ్దిదారుల ఎంపికను అధికారులు ఏకపక్షంగా చేశారని,లబ్దిదారుల ఎంపికలో రాజకీయ జోక్యం ఉండకూడదన్నారు. సామరస్యంగా ఆందోళన చేస్తున్న సీపీఐ(ఎం)నాయకుల పైన పోలీసులు దాడి చేయడం అన్యాయమన్నారు. స్థానిక బీఆర్ఎస్ నాయకుల ప్రోత్సాహంతోనే పోలీసులు దాడికి పాల్పడ్డారని విమర్శించారు.సీపీఐ(ఎం) నాయకులపై పోలీసులు బనాయించిన అక్రమకేసులను ఎత్తివేయాలని కోరారు. లేనిపక్షంలో జిల్లావ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

సారూ.. జర మాపై దయ చూపండి?

నవతెలంగాణ-నాగారం

దళితులకు జీవనోపాధియే ముఖ్య ఉద్దేశంగా సీఎం కేసీఆర్ దళితులకు దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టారు కానీ తుంగతుర్తి నియోజకవర్గంలో కొన్ని మండలాలకు మాత్రమే దళితబంధు పథకం అందింది .రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి సొంత మండలమైన నాగారం మండలానికి దళితబంధు అందలేదు కానీ నాగారం మండలం పక్కన ఉన్న తిరుమలగిరి జాజిరెడ్డిగూడెం తుంగతుర్తి మండలాలుకు అందాయి.సొంత మండలమైన నాగారం మండలానికి దళితబంధు పథకం ప్రకటన నేటికీ ఊసే లేదు.నాగారం మండలంలో 14 గ్రామ పంచాయతీలు ఉండగా అందులో సుమారు 8వేల దళిత కుటుంబాలు ఉండగా నేటికీ ఏ ఒక్కరికి దళితబంధు అందకపోవడం ఏమిటని మండల ప్రజలు ప్రశ్నించుకుంటున్నారు.మంత్రి పలుమార్లు మండలాన్ని అన్ని రంగాల్లో ముందు ఉంచడమే తన లక్ష్యమని చెప్పిన అది ప్రకటనలకే పరిమితమవుతుందని మండలవాసులు బహిరంగంగా చర్చించుకోవడం గమనించదగ్గ విషయం ఎన్నికలు సమీపిస్తున్న దళితబంధు అందకపోవడంతో పక్క మండలాల మీద ఉన్న ధ్యాస సొంత మండలంపై లేదని మండల దళితులు వాపోతున్నారు.వెంటనే దళితులపై దయ చూపి దళితబంధు ఇవ్వాలని మంత్రి శాసనసభ్యులను కోరుకుంటున్నారు.

దళితబంధు అందింది

కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి-దేవరకొండ యాదగిరి



తిరుమలగిరి, అర్వపల్లి, తుంగతుర్తి మండలాల్లోని దళితులకు దళితబంధు పథకం అందింది కానీ నాగారం మండలంలోని దళితులపై దయ చూపి దళితబంధును వెంటనే ఇవ్వాలని మంత్రి జగదీశ్‌రెడ్డిని ,ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్‌ను కోరుకుంటున్నా.

దళితబంధుపై సమాచారం లేదు

ఎంపీడీఓ జి.శోభారాణి

మండలంలో దళితబంధు పథకం గురించి మాకు ఎలాంటి సమాచారం లేదు.ప్రభుత్వం నుండి ఎలాంటి ఆదేశాలు రాలేవు.

మట్టిపల్లిసైదులుపై దాడి చేసిన ఎస్సైను సస్పెండ్ చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

మోతె మండలం విభలాపురం గ్రామంలో అర్హత లేని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ శాంతియుతంగా గ్రామంలో నిరసన తెలియజేస్తున్న సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులుపై దాడి చేసిన మోతె ఎస్సై మహేష్‌ను వెంటనే సస్పెండ్ చేసి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాల్సిన ప్రభుత్వం అధికారులు అధికార పార్టీకి వత్తాసు పలుకుతూ అర్హత లేనివారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు.అర్హత కలిగిన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని అడిగిన పార్టీ మట్టిపల్లి సైదులుపై దాడి చేయడాన్ని ప్రజలు, ప్రజాతంత్రవాదులు ఖండించాలని కోరారు.దాడులకు భయపడే ప్రసక్తే లేదన్నారు.కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య అనుసరిస్తున్న వైఖరి ప్రజలకు వ్యతిరేకంగా ఉందన్నారు.ఇకనైనా ఎమ్మెల్యే తన వైఖర్ని మార్చుకొని సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందేలా చూడాలని కోరారు.



జూన్ 2 వేడుకలను విజయవంతం చేయాలి

- పోలీస్‌పరేడ్ గ్రౌండ్ పరిశీలన
- అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలో జూన్2 న జరిగే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఘనంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో కలసి పనిచేయాలని అదనపు కలెక్టర్ పాటిల్ హేమంతకేశవ్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్‌ను జూన్ 2 కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం చేసి మైదానాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే కార్యక్రమంలో మున్సిపల్ శాఖ ద్వారా పరేడ్ గ్రౌండ్‌ను అందుబాటులో ఉంచాలన్నారు.అలాగే కార్యక్రమాలను వీక్షించే వారికి తాగునీటి వసతి కల్పించాలని సూచించారు.విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిరంతరం విద్యుత్ ఉండేలా చూడాలని, మెడికల్‌స్టాల్ ఏర్పాటు చేసి వైద్యులు, సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు.విద్యాశాఖ ఆధ్వర్యంలో కల్చరల్ కార్యక్రమాలు చేపట్టాలని, ఆర్అండ్‌బీ శాఖ ద్వారా స్టేజీతో పాటు గ్యాలరీలు ఏర్పాటు చేయాలన్నారు.రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ప్రోటోకాల్, స్టేజి, వీఐపీ గ్యాలరీలు ఏర్పాటుతో పాటు పర్యవేక్షణ చేయాలన్నారు.అలాగే పోలీస్ శాఖ ద్వారా పరేడ్ నిర్వహణ, అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఫైరింజన్లను అందుబాటులో ఉంచాలని సూచించారు.గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్టాల్స్, జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై శకటాలను ఏర్పాటు చేయాలన్నారు.కార్యక్రమం నిర్వహణలో భాగంగా సౌండ్ సిస్టంలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు.ఈ వేడుకలను విజయవంతంగా జరిపేందుకు అధికారులు సమన్వయం, నిబద్ధతతో పనిచేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఆర్డీఓ కిశోర్‌కుమార్, డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్,మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి, తహసీల్దార్ వెంకన్న, పోలీస్,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెడుతుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.శుక్రవారం పట్టణంలోని ఏఆర్ఏఆర్ ఫంక్షన్‌హాల్‌లో అనంతగిరి, కోదాడ మండలాలకు కోదాడ పట్టణానికి చెందిన 312 మంది లబ్దిదారులకు 3కోట్లా 36 వేలా 192 రూపాయల గల కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను ఆయన అందజేసి మాట్లాడారు.సీఎం కేసీఆర్ సంక్షేమపథకాల పితామహుడని కొనియాడారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయని తెలిపారు.రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే సీఎం కేసీఆర్ ముఖ్య లక్ష్యమన్నారు.అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వివిధ కారణాల చేత ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందిన 72 మంది లబ్దిదారులకు 16లక్షలా 7 వేల రూపాయల విలువైన చెక్కులను అందజేశారు. అనంతరం లబ్దిదారులందరికీ భోజన ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీలు చింత కవితరాధారెడ్డి, చుండూరు వెంకటేశ్వర్లు,జెడ్పీటీసీ మండలపుశేషుకృష్ణకుమారి,ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పట్టణ కౌన్సిలర్లు,బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మౌలికవసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట

నవతెలంగాణ-పాలకవీడు

గ్రామీణ మారుమూల ప్రాంతాల్లో సైతం మౌలిక వసతుల కల్పనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి తెలిపారు.శుక్రవారం మండలంలోని మూసీ ఒడ్డు సింగారం గ్రామంలో సీసీరోడ్డు నిర్మాణానికి సర్పంచ్ బోయబోయిన వెంకటరమణభిక్షంతో కలిసి శంకుస్థాపన చేశారు. నూతనంగా ఏర్పడిన పాలకీడు మండలంలోని 22 గ్రామపంచాయతీల్లో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సహకారంతో, అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిపామని స్పష్టం చేశారు.సింగారంలో ముస్లిం సోదరుల విజ్ఞప్తి మేరకు కబరస్థాన్ దగ్గరికి వెళ్లేందుకు సీసీరోడ్డు నిర్మాణానికి, డీఎంఎస్‌టీ నిధుల నుండి రూ.5 లక్షలు కేటాయించామన్నారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ సత్యనారాయణరెడ్డి,ఎంపీటీసీ వెంకటయ్య, ఉపసర్పంచ్ రావులకోటయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు మళ్లేపల్లి కోటయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్‌కె.గౌస్, బీఆర్ఎస్ నాయకులు రావులకొండలు, వార్డుసభ్యులు పాల్గొన్నారు.



విత్తనాలు, ఎరువుల సరఫరాపై సమావేశం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ఈ సంవత్సరం వానాకాలం సీజన్‌కు మండలం రైతులకు సకాలంలో విత్తనాలు, ఎరువులు సరఫరా గురించి మండల విత్తన, ఎరువులు దుకాణాల యజమానులతో శుక్రవారం ఏఈ కృష్ణ సందీప్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా విత్తన, ఎరువులు నిల్వలపై సమీక్షించి, సీజన్‌కు సరిపడా అన్నీ విత్తనాలు, ఎరువులు,పురుగుమందులు అందుబాటులో ఉంచేవిధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.టాస్క్‌ఫోర్స్ టీం ద్వారా అన్నీ విత్తన, ఎరువులు, పురుగు మందుల దుకాణాలను తనిఖీ చేస్తారని, దుకాణదారులందరూ పీఓఎస్ మెషిన్ ద్వారానే ఎరువులను విక్రయించాలని, లేనిపక్షంలో చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శేషగిరిరావు, మండల వ్యవసాయఅధికారి కృష్ణసందీప్, ఎస్సై శ్రీకాంత్‌గౌడ్, ఏఈఓ సంధ్య డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం


నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

యాదాద్రిభువనగిరి

4

శనివారం 27 మే 2023



ఏరియాస్పత్రిలో వసతులు కల్పించాలని వినతి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి ప్రభుత్వ ఏరియాస్పత్రిలో సౌకర్యాలు కల్పించాలని వైఎస్ఆర్ టీపీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్ఎంఓ, సూపరింటెండెంట్ చిన్న నాయక్‌ను కలిసిన అనంతరం జిల్లా కలెక్టరేట్ ఏఓ నాగేశ్వర్ చారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు అతహర్ మాట్లాడుతూ భువనగిరి జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో రాత్రి సమయంలో అత్యవసర రోగులు వస్తే కనీస సదుపాయాలు ఎక్సరే , రక్త పరీక్షలు నిర్వహించలేని హీన పరిస్థితి ఉందన్నారు. మందుల కొరత విపరీతంగా ఉందన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యాక్షులు సుర్వి వెంకటేష్ గౌడ్,జిల్లా మహిళా అధ్యక్షురాలు పద్మ,జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు షకీల్, పట్టణ అధ్యక్షులు సాయి నివాస్, పట్టణ మైనారిటీ అధ్యక్షులు వాహేద్, యూత్ కార్యదర్శి రాకేష్, నాయకులు జోగు వెంకటేష్ నవీన్,శ్రవణ్, ముజాహిద్ పాల్గొన్నారు.

30న జెడ్పీ సర్వసభ్య సమావేశం

- జెడ్పీ సీఈవో కృష్ణారెడ్డి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ఈనెల 30న ఉదయం 10:30కు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అధ్యక్షతన జెడ్పీ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్టు జెడ్పీ సీఈఓ సిహెచ్.కృష్ణారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా స్థాయి అధికారులు సకాలంలో హాజరుకావాలని ఎవరికీ మినహాయింపు లేదన్ని పేర్కొన్నారు. వివిధ శాఖలపై సమీక్ష సమావేశం ఉంటుందని అందరూ తమ వెంట ఎజెండాకు సంబంధించిన అంశాలను తీసుకురావాలని కోరారు.

బెల్లి లలిత వర్ధంతి

నవతెలంగాణ -వలిగొండ రూరల్



మండలంలోని టేకులసోమారం గ్రామంలో ప్రజా గాయకురాలు బెల్లి లలితక్క 24వ వర్ధంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చేగూరి శంకర్ , అజయ్ ,వంశి రాజ్ మాట్లాడుతూ వెట్టిచాకిరి విముక్తి కోసం సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులను వ్యతిరేకంగా నిరంతరం మహిళ అభ్యున్నతికి కోసం, బహుజన రాజ్యాధికారం కోసం తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం నిరంతరం శ్రమించిన తెలంగాణ గాన కోకిల బెల్లిలలితక్క జయంతి, వర్ధంతి రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేయాలి అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రేఖల సుధీర్ ,లింగస్వామి, నవీన్ గౌడ్, సైదులు ,బాలకృష్ణ, వినయ్, గణేష్, ప్రసాద్ ,బన్నీ, భాను, తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలంగాణ ఉద్యమకారిణి బెల్లి లలిత విగ్రహాన్ని ప్రభుత్వంహైదరాబాద్ ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని యాదవ సంఘం జిల్లా నాయకులు జంగ శ్రీను, బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ కోరారు. తెలంగాణ గాన కోకిల బెల్లి లలిత 24వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మున్సిపల్ కేంద్రంలోని చెరువు కట్ట చౌరస్తాలో యాదవ సంఘం, బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో వేర్వేరుగా ఆమె చిత్రపటాలకు పూలమాలలు వేసినివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రజల సమస్యలపై, ప్రత్యేక రాష్ట్రం కోసం తన పాటల ద్వారా ప్రజల గొంతుకైందన్నారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు పురుగుల మల్లయ్య, కౌన్సిలర్ పురుగుల వెంకన్న, జంగ వెంకటనర్సయ్య, జంగ నాగరాజు, అవిశెట్టి నాగరాజు, చిర్రబోయిన కొమురయ్య, శ్రీరాంమురళీ, జంగ సతీష్, కన్నెబోయిన సతీష్, వడకాల యాదగిరి, పురుగుల లింగయ్యయ, నల్ల మధు, పురుగుల నాగరాజు, జంగ నరేష్, చిన్నపడిశాల మాజీ సర్పంచ్ దబ్బెటి నర్సయ్య, నాయకులు బయ్యని రాజు, లెంకల వేణు, మామిడాల యాకేష్, నల్ల కుమార్, బత్తిని ప్రభాకర్, కురిమిళ్ల రాములు, మొరిగాల సురేష్, హరీష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

కడవేరు సరోజకు జాయింట్ చెక్ పవర్

నవతెలంగాణ -వలిగొండరూరల్

మండల పరిధిలోని వెల్వర్తి గ్రామపంచాయతీ సర్పంచ్ పసల అన్నా మేరీ నీ ఈనెల 23వ తేదీన జిల్లా కలెక్టర్ పమేళాసత్పతి విధుల నుండి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. శుక్రవారం వెలువర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి జాయింట్ చెక్ పవర్ కోసం ఎన్నిక నిర్వహించగా 9 వ వార్డు సభ్యురాలు కడవేరు సరోజను మెజార్టీ సభ్యులు ఎన్నుకుంటూ జాయింట్ చెక్ పవర్ ను కల్పిస్తూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి వీసం నరేందర్ మాట్లాడుతూ సర్పంచ్‌ను విధుల నుండి తొలగించడంతో జాయింట్ చెక్ పవర్ కోసం సమావేశం నిర్వహించగా కడవేరు సరోజను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా కడవేరు సరోజ మాట్లాడుతూ ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా గ్రామ అభివృద్ధి పనుల కోసం మాత్రమే నిధులు వినియోగపడే విధంగా కృషి చేస్తానని తెలిపారు.



సినీనటి కరాటే కల్యాణిపై సస్పెన్షన్ ఎత్తివేయాలి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ఖమ్మంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని శ్రీ కృష్ణుని రూపంలో పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ హైకోర్టు ఆశ్రయించి స్టే తెచ్చిన సినినటి కరాటే కల్యాణిపై మా అసోషియేషన్ అధ్యక్షుడు మంచు విష్ణు సస్పెన్స్ వేయడాన్ని యదాద్రిభువనగిరి యాదవ సంఘం నాయకులు తీవ్రంగా ఖండించారు. వెంటనే కల్యాణిపై సస్పెన్షన్ ఎత్తేయాలని డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లాకేంద్రంలో వారు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సినీరంగానికి కల్యాణి తన కుల దైవం గురించి పోరాటం చేసింది తప్ప సినీరంగానికి మా అసోషియేషన్‌కి ఎలాంటి సంబంధం లేదని సస్పెన్షన్ ఎత్తివేయకుంటే మా కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా నాయకులు పుట్ట విరేష్ యాదవ్ , గొల్లకురుమ డోలుదెబ్బ అధ్యక్షులు బెల్లి చంద్రశేకర్ యాదవ్, ఉద్య స్టేట్ కోర్ కమిటి మెంబర్ గుండబోయిన సురేష్ యాదవ్, మహిళా న్యాయవాది జెన్ని వెన్నెల, ప్రజా సంఘాల నాయకులు జి బాలకృష్ణ యాదవ్, రకాల రమేష్ యాదవ్, దయాకర్ యాదవ్, మధుకర్ యదవ్, బాలాస్వామియాదవ్, గుత్తి శివుడు యదవసంఘం నాయకులు పాల్గొన్నారు.



గొంగిడి దంపతులకు సీఎం కేసీఆర్ అభినందన

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రభుత్వం సంక్షేమ పథకాలను ఇంటింటా చేర్చుతున్నారని, బీఆర్ఎస్ పార్టీని ఆలేరు కంచుకోటగా తీర్చిదిద్దినందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారని, సమన్వయంతో పని చేసుకుంటూ మరింత ముందుకు వెళ్లండని, నా ఆశీస్సులు ఎప్పటికీ ఉంటాయంటూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత, ఎన్ డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి అభినందించారు. శుక్రవారం హైదరాబాద్ లోని ప్రగతి భవన్ లో ముఖ్యమంత్రి కేసీఆర్ ను గొంగిడి దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యాదాద్రి లడ్డూ ప్రసాదం అందజేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న తీరును సీఎం ప్రత్యేకంగా గుర్తు చేసి ప్రశంసించారు. పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట పట్టణం నుండి అనుబంధ పాతగుట్ట ఆలయానికి రెండు లైన్ల రోడ్డుకు నిధులు కేటాయించాలని, ఆలేరు నియోజక వర్గములోని బీటీ రోడ్ల కోసం, మైనారిటీల కోరిక మేరకు కొన్ని కబ్రస్తన్, పీర్ల కొట్టాల కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు.



'కంటివెలుగు' ప్రారంభం

నవతెలంగాణ-తుర్కపల్లి

మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ నాగారం మహేందర్ శుక్రవారం ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని ,కంటి సమస్యలు ఉన్నవారు కంటి పరీక్షలు నిర్వహించుకొని, అద్దాలను, మందులను ఉచితంగా పొందవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, ఉప సర్పంచ్ తిరుపతిరెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు సుధీర్ రెడ్డి, ఏఎన్ఎం భాగ్యలక్ష్మి, ఆశా వర్కర్లు మంగ ,భాగ్యలక్ష్మి ,వనజ ,సంతోష, స్వరూప, పీహెచ్‌సీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



మట్టిపల్లి సైదులుపై పోలీసుల దాడిని ఖండించండి

ఆలేరురూరల్: మోతే మండలంలో ఇవాళపురం శుక్రవారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో లబ్దిదారుల ఎంపికలో జరిగిన అవకతవకలను అరికట్టాలని అర్హులైన పేదలకు డబుల్ బెడ్లు ఇండ్లు కేటాయించాలని ఆందోళన చేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మట్టిపల్లి సైదులు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గోపాల్ రెడ్డి, నాయకులు పైన పోలీసులు మూకమ్మడిగా దాడి చేయడాన్ని ఖండించాలని బాధ్యులైన పోలీసులపై చర్య తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి జూకంటి పౌల్, మండల అధ్యక్షులు బొమ్మ కంటి లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. లబ్దిదారుల ఎంపిక అధికారులు ఏకపక్షంగా చేశారని అర్హులైన పేదలకు అందటం లేదని, రాజకీయ జోక్యం ఉండకూడదని రాములు అన్నారు సామరస్యంగా ఆందోళన చేస్తున్న నాయకుల పైన పోలీసులు దాడి చేయడం అన్యాయమన్నారు. స్థానిక బీఆర్ఎస్ నాయకుల ప్రోత్సాహం తోనే పోలీసులు దాడికి పాల్పడ్డారని వారు ఆరోపించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకుల పైన పెట్టిన అక్రమ కేసును ఎత్తు వేయాలని డిమాండ్ చేశారు.

ధాన్యం కొనుగోలు చేయాలని అఖిలపక్షం రాస్తారోకో

- బస్తాకు రూ.5 ఇస్తేనే లారీలు పంపుతామంటున్నారని రైతుల ఆగ్రహం
- పాలడుగులో 3గంటలు రోడ్డుపై బైటాయించి నిరసన

నవతెలంగాణ-మోత్కూరు



మోత్కూరు మండలం పాలడుగు గ్రామ ఐకేపీ కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు చేయడం లేదని, బస్తాల ఎగుమతికి లారీలు పంపడం లేదని రైతులు, అఖిలపక్షం నాయకులు శుక్రవారం రోడ్డెక్కారు. వలిగొండ-తొర్రూర్ రోడ్డుపై సుమారు మూడు గంటల పాటు బైటాయించడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా రైతులు, నాయకులు మాట్లాడుతూ గ్రామంలో ధాన్యం కొనుగోలు కోసం ఐకేపీ కేంద్రం ఏర్పాటు చేయగా సుమారు 140 మంది రైతులు ధాన్యం తెచ్చి కేంద్రంలో పోయగా ఇప్పటి వరకు 40 మంది రైతులకు చెందిన ధాన్యం మాత్రమే కొన్నారని తెలిపారు. అకాల వర్షాలతో ఇప్పటికే పలుమార్లు ధాన్యం తడిసి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, తూకం వేసిన బస్తాలు తరలించేందుకు బస్తాకు రూ.2 ఇస్తేనే లారీలు పంపుతామంటే ఇచ్చామని, ఇప్పుడు బస్తాకు రూ.5 ఇస్తేనే పంపుతామంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాలతో ధాన్యం తడిసి మొలకెత్తడంతో పాటు రంగు మారి రైతులు తీవ్రంగా నష్టపోయారని, లారీలు రాక కొనుగోళ్లు నిలిచిపోవడంతో రోజుల తరబడి కేంద్రంలో పడిగాపులు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో ఏ గ్రేడ్ గా ధాన్యం కొంటున్నా మిల్లుల వద్దకు వెళ్లగానే బి గ్రేడ్ గానే దించుకుంటున్నారని, బస్తాకు రెండు కిలోలు కటింగ్ పెడుతుండటంతో తీవ్రంగా నష్టపోతున్నామని తెలిపారు. సుమారు మూడు గంటల పాటు వలిగొండ-తొర్రూర్ (930పీ నేషనల్ హైవే) ప్రధాన రహదారిపై బైఠాయించడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోగా మోత్కూరు ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి సిబ్బందితో గ్రామానికి చేరుకుని రైతులతో మాట్లాడారు. రైతుల సమస్యపై ఆయన సివిల్ సప్లయ్ డీఎం గోపీకృష్ణతో ఫోన్లో మాట్లాడగా వెంటనే రెండు లారీలు పంపడంతో పాటు రోజుకు రెండు లారీలు పంపుతామని, రైతుల ధాన్యమంతా కొనుగోలు చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మర్రిపెల్లి యాదయ్య, ఉపసర్పంచ్ ఎడ్ల భగవంతు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మాజీ ఎంపీటీసీ అంతటి నర్సయ్య, బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి కొంగరి బాలరాజు, బీజేపీ నాయకుడు గూదె మధుసూదన్, నాయకులు దడిపెల్లి ప్రభాకర్, కొంపెల్లి ముత్తమ్మ, పిట్టల చంద్రయ్య, చింతకింది సోమరాజు, వడ్డెపల్లి లక్ష్మణ్, కొంపెల్లి గంగయ్య, అంతటి వెంకటయ్య, బద్దం సత్తిరెడ్డి, వల్లపు సైదులు, జెల్ల నాందేవ్, పబ్బు మహేష్, కొంపెల్లి రాజు, కొన్న మత్స్యగిరి, కొంపెల్లి గణేష్, బరిగెల శేఖర్, బొడిగె కంట్లం తదితరులు పాల్గొన్నారు.

హోమియోపతి వైద్యశాలలో 2గంటలే వైద్యసేవలు

- 11గంటలకు తెరిచి ఒంటిగంటకు మూసివేత

నవతెలంగాణ- ఆలేరు రూరల్

ప్రభుత్వ హోమియోపతి వైద్యశాలలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు తిరిగి రెండు గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు 6:00 గంటలు పని చేయాలి కానీ మండలంలోని కొలనుపాక గ్రామంలో 1998లో హోమియోపతి ఆస్పత్రిని ప్రారంభించారు. అప్పటినుండి ఎంతోమంది హోమియోపతి డాక్టర్లు బదిలీ అయ్యారు. కానీ 8 ఏండ్ల కింద వచ్చిన వైద్యురాలు లలిత ఇప్పటికి కూడా కొనసాగుతుంది. తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ఉదయం 11 గంటలకు వైద్యశాలకు వచ్చి మళ్లీ తిరిగి ఒంటిగంట సమయం దాటగానే వైద్యశాలకు తాళం వేసి వారు నివాసముంటున్న హైదరాబాద్‌కు వెళ్తున్నారు .కొలనుపాక గ్రామానికి ఆనుకొని ఉన్న చుట్టుపక్కల గ్రామాలైన రాఘవపురం, పటేల్ గూడెం ,శ్రీనివాసపురం, దూది వెంకటాపురం, నమిలే, పెద్దరామరచర్ల ,చిన్న రామచర్ల, సోమరం ,బొందుగుల గ్రామాల నుండి అధిక సంఖ్యలో హోమియోపతి మందులకు అలవాటు పడ్డ రోగులు, వృద్ధులు నిత్యం వస్తున్నారు. వారు వచ్చినప్పుడు వైద్యురాలు అందుబాటులో ఉండకపోవడం, అసలే ఎండాకాలం కావడంలో ఇబ్బందులు పడుతున్నారు. చూసిచూసి వెనుదిరిగి వెళ్లిపోతున్నారు. వారానికి రెండు రోజులు కూడా హోమియోపతి వైద్యశాలకు రావడం లేదని, వచ్చినా గాని రెండు గంటలు మాత్రమే ఉండి వెళ్లిపోతుందని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



ఫోను లేదు ఏమీ లేదు పో...

ఆస్పత్రికి వచ్చిన డాక్టర్‌ను వృద్ధులు అడిగితే... 'డాక్టర్ అమ్మ నువ్వు ఎప్పుడు వస్తావు మేము దావకానకు ఎప్పుడు రావాలి అని ఫోన్ చేసి అడుగుదామంటే ఫోను లేదు ఏమీ లేదు పో నేను వచ్చినప్పుడు దావకాన ఉంటది అప్పుడు చూపించుకోవాలి' అని సమాధానం చెబుతుంది. కనీసం ప్రజాప్రతినిధులకు అధికారులకు కూడా ఫోన్ నెంబర్ ఇవ్వకపోవడంతో చుట్టుపక్కల నుండి వచ్చే ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. సమస్యపై ఉన్నత అధికారులు చొరవ తీసుకొని వైద్యు రాలు సమయపాలన పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వెంచర్ యజమానులు 10 శాతం భూమిని జీపీకి కేటాయించాలి

నవతెలంగాణ-తుర్కపల్లి



డీటీసీపీ లే అవుట్ ప్రకారం వెంచర్ యజమానులు 10శాతం భూమిని గ్రామపంచాయతీకి కేటాయించాలని ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్‌నాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన వెంచర్లో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టకుండా వెంచర్ యజమానులు ఆన్‌లైన్‌లోనే అమ్మకాలు నిర్వహిస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదని సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంచర్లలో అన్ని అభివృద్ధి పనులు చేపట్టిన తర్వాతనే ప్లాట్లను అమ్ముకోవాల్సి ఉంటుందని ఈ నిబంధనలను పాటించకుండా వెంచర్ యజమానులు పంచాయతీ కార్యదర్శులతో కుమ్మక్కై ప్లాట్లను ఆన్‌లైన్లో అమ్మకాలు చేపడుతున్నట్లు ఎంపీటీసీలు గిద్దె కరుణాకర్, మోహన్ బాబులు అధికారులను ప్రశ్నించారు. చిన్న లక్ష్మాపూర్ గ్రామంలో అసైన్డ్ ల్యాండ్‌ను అధికారులు గుర్తించాలని ఎంపీటీసీ అధికారులను అడిగారు. తుర్కపల్లి మండల కేంద్రంలో అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్‌లు ఇవ్వాలని, అర్హులకు కేటాయించారని మండల కేంద్రానికి చెందిన సర్పంచ్‌గా తనను ఆహ్వానించలేదని సర్పంచ్ పడాల వనిత శ్రీనివాస్ ఆరోపించారు. వడ్ల కొనుగోలు కేంద్రాల్లో కొత్త బస్తాలని వాడాలని సభ్యులు అధికారులను అడిగారు. ఈ సందర్భంగా ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్, జెడ్పీ వైస్ చైర్మెన్ ధనావత్ బిక్కు నాయక్ లు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే మొదటి స్థానంలో ఉందని అన్నారు.రాష్ట్ర అభివృద్ధికి కేసిఆర్ ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, ఎంపీడీవో మానే ఉమాదేవి ,ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు కానుగంటి శ్రీనివాస్ యాదవ్ ,గిద్దె కరుణాకర్, పలుగుల నవీన్ కుమార్ ,మోహన్ బాబు, బోర్ల శ్రీలత, కోమటిరెడ్డి సంతోష, ప్రతిభ రాజేష్, కో ఆప్షన్ సభ్యుడు రహమత్, సర్పంచులు పడాల వనిత శ్రీనివాస్, పోగుల ఆంజనేయులు, నాగారం మహేందర్, ఇమ్మడి మల్లప్ప, శ్రీనివాస్ రెడ్డి, కల్లూరు ప్రభాకర్ రెడ్డి, మీనా పండు, నాంసాన్ సత్యనారాయణ ,అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజాగర్జన బహిరంగ సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-భూధాన్‌పోచంపల్లి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగే సీపీఐ ప్రజాగర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్ ప్రజలకు పిలుపునిచ్చారు శుక్రవారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ వ్యతిరేకంగా పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రకాశం స్టేడియంలో లక్ష మంది బహిరంగ సభ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల పార్టీ కార్యదర్శి గోదల భూషణ్, నరసింహ రాములు, సురకంటి సాయి రెడ్డి మిరియాల కృష్ణమూర్తి, వడ్డేపల్లి యాదగిరి, బాల నరసింహ, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు

గ్రామాలభివృద్ధికి బీఆర్ఎస్ కృషి

నవతెలంగాణ-ఆలేరు రూరల్

బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని రాఘవపురం గ్రామంలో ఎంఆర్ఆర్ నిధుల నుండి రూ.64 లక్షలతో కొలనుపాక గ్రామం నుండి రాఘవపురం గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వాలు పట్టణాలకే బీటీ రోడ్లు ఏర్పాటు వేశాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం గ్రామాలభివృద్ధికి కృషి చేయడంలో ముందుంటుందన్నారు. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలు గ్రామంలో ప్రతి గడపకూ చేరాయన్నారు. దేశానికి పట్టుగొమ్మల్లాగా గ్రామాలు అభివృద్ధి చెందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బక్క రాంప్రసాద్ ,ఉప సర్పంచ్ పరిదే పద్మ, మండల పార్టీ అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ ,గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లేష్ ,మండల నాయకులు పరిదే సంతోష్ ,మాజీ ఎంపీపీ స్వరూప ,మాజీ ఎంపిటిసి మామిడాల అంజయ్య, విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు భానుచందర్ నాయకులు వార్డు సభ్యులు మధ్యల నరేష్ ,ఆరె బాలరాజు, పాండు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్

యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం రాత్రి ఆలేరు పురపాలక సంఘం లోని బహదూర్ పేటలో జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బహదూర్ పేట చెందిన త్యాప రాజేందర్ (30) కూలిపని చేసుకొని జీవనం సాగిస్తున్నాడు. కొందరి వ్యక్తుల కారణంగా తీవ్ర మానసిక వేదన చెందుతున్నానని, పోస్కో చట్టం కేసు సంబంధించి కేసులో తిరగాల్సి వస్తుందని ఆవేదన తట్టుకోలేకనే ఆత్మహత్యకు పాల్పడుతున్నట్టు సుసైడ్ నోట్ రాశాడు. మృతుడికి భార్య, ఇద్దరు చిన్నారులు ఉన్నారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై జి.వెంకట శ్రీనివాస్ తెలిపారు.

ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలి

నవతెలంగాణ-రామన్నపేట



భక్తి భావాన్ని, ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలని స్థానిక మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలంలోని బోగారం గ్రామంలో నాలుగు రోజులపాటు నిర్వహించిన నిర్వహించిన బొడ్రాయి, శ్రీ సీతారామచంద్ర స్వామి ధ్వజస్తంభం, శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు వేముల వీరేశం శుక్రవారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు గోదాసు పృథ్వీరాజ్, జేల్లా వెంకటేష్, ఎంపీటీసీ రెహన్, అక్రమ్, గొలుసుల ప్రసాద్, కునూరు సాయికుమార్, బొగా గణేష్, బొడ్డుపల్లి రాజు, వైద్యం సాయి, పల్లపు రవి, హిమాం, ఉదయ్, శ్రీకాంత్ ఉన్నారు.

బీఆర్ఎస్‌లో 100 మంది చేరిక

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరి గుట్ట పట్టణానికి చెందిన సుమారు 100 మంది యువకులు వివిధ పార్టీలకు రాజీనామా చేసి ఆరే శివ గౌడ్ నాయకత్వంలో శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు కర్రేవెంకటయ్య, మార్కెట్ కమిటీ చైర్మెన్ గడ్డమీది రవీందర్ గౌడ్, పట్టణ అధ్యక్షులు పెలిమెల్లి శ్రీధర్ ,కౌన్సిలర్లు ఆవుల సాయి పాల్గొనగా చేరిన వారిలో దూసరి శ్రీకాంత్ ,కంసాని చిన్న సుర్వంగ కార్తీక్, ఆరె రాకేష్ సుధా గాని శ్రవణ్ ,బండి శేషు కంచు గట్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకేంద్రాలకు లారీలను పంపించాలని వినతి

నవతెలంగాణ-రాజాపేట

ధాన్యం కొనుగోలు కేంద్రాలకు లారీలను పంపించాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం, సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ రవికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్, సీపీఐ (ఎం) జిల్లా నాయకులు మంగ నరసింహులు, బబ్బూరి పోశెట్టి, ఉస్మాన్ షరీఫ్, సీనియర్ జర్నలిస్టు చీర మహిపాల్, ఉద్యోగుల సంఘం నాయకుడు రావుల శ్రీను, యువజన సంఘం నాయకులు రంగ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని వినతి

నవతెలంగాణ- రామన్నపేట

రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి శిథిలావస్థలో ఉన్నందున నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసి, వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని కోరుతూ నల్గొండ జిల్లా పర్యటనకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ను శుక్రవారం కలుసుకొని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వినతి పత్రం అందజేశారు. నకిరేకల్ నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న పనుల గురించి వివరించి నిధులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

సీపీఐ బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

సీపీఐ ఇంటింటి ప్రచారం ముగింపు, కార్యక్రమంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెంలో జూన్ 4వ తేదీన నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో పోస్టర్‌ను ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశంలోని 500 ప్రభుత్వ సంస్థలను ఆదానికి, అంబానికి అమ్మేందుకు ప్రయివేట్‌పరం చేస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో చౌడబోయిన కనకయ, ఆంజనేయులు, రాజారెడ్డి ,శీను ,ఉప్పలయ్య, జాంగిర్, వెంకటేష్ ,రామ్నర్సయ్య అలిమ బేగం తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ మోహన్ రావు జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు అకవరం మోహన్ రావు జన్మదిన పురస్కరించుకొని చిన్న పత్రికల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణ కేంద్రంలో కేక్ కట్ చేశారు. ఆయన్ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎండి షానుర్ బాబా , చిన్న పత్రికల సంఘం జిల్లా అధ్యక్షులు చితకింది వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు గంగాధర్ శ్రవణ్ కుమార్, పోతుగంటి సంపత్ కుమార్, చింతకింది కృష్ణ, టి ఆర్ 9 రిపోర్టర్ బైరి విశ్వనాథన్ గౌడ్, మంచన మల్లేశం, ఎండి జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

బంగారు పతకం విజేతను అభినందించిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ-భువనగిరి

ఈ నెల 12 నుంచి 20వ తేదీ వరకు ఏషియన్ పసిఫిక్ మాస్టర్ గేమ్స్ 2023 సౌత్ కొరియాలో నిర్వహించగా తెలంగాణ రాష్ట్ర భువనగిరి పట్టణానికి చెందిన అంభోజు అనిల్ కుమార్ రెండు పతకాలు అథ్లెటిక్స్ విభాగంలో సాధించిన సందర్భంగా తెలంగాణ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి హైదరాబాదులోని తన క్యాంప్ ఆఫీసులో శుక్రవారం ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాస్టర్ గేమ్స్ అసోసియేషన్ చైర్మన్ జగజీవన్ రెడ్డి, అసోసియేషన్ అధ్యక్షులు ఏం.సంగీత, సెక్రటరీ డాక్టర్ సంతోష్ కుమార్, వేణుమాధవ్ పాల్గొన్నారు.



ఆర్ఆర్ఆర్ కార్యక్రమం

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీలోని మూడవ వార్డులో శుక్రవారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్ఆర్ఆర్ కార్యక్రమానికి అవార్డు కౌన్సిలర్ శిరీష మోహన్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ట్రిపుల్ ఆర్ అనగా తగ్గించటం, పునర్వినియోగం, రీసైకిల్ అని, ప్లాస్టిక్‌తో తయారు చేసిన వస్తువులను వీలైనంత వరకు తగ్గించటం, తప్పనిసరి వస్తువులను పునర్వినియోగించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. మున్సిపల్ సిబ్బందితో వార్డులోని ఇంటింటికి తిరిగి ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ నిరంజన్, లక్ష్మి, బాలాజీ, పుష్ప, రత్నకుమారి, చిన్న మల్లు, మున్సిపల్ పారిశుద్ధ్య ఉద్యోగులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అరెస్టులకు నిరసనగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళన

నవతెలంగాణ-దామరచర్ల

మిర్యాలగూడ నియోజకవర్గంలో మంత్రులు పర్యటన సందర్భంగా అక్రమ అరెస్ట్ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులను వెంటనే విడుదల చేయాలని ఆ పార్టీ ఆధ్వర్యంలో దామరచర్లలో శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరన్నారు. బీఆర్ఎస్ మంత్రుల పర్యటన సందర్భంగా అరెస్ట్ చేసిన తమ పార్టీ నాయకులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో అభివృద్ధి ఎక్కడ అన్ని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకన్న యాదవ్, దామరచర్ల సర్పంచ్ బంటు కిరణ్, వీర్లపాలెం సర్పంచ్ అంజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సదానందం, మోహన్ నాయక్, నాగు నాయక్, దుర్గ, చెన్నయ్య శ్రీను, కోటిరెడ్డి, గడ్డం సైదులు, నాగరాజు, యాతం సైదులు, యువజన నాయకులు కిషన్‌నాయక్, వేణు, మధు, హుస్సేన్ పాల్గొన్నారు.

నంది విగ్రహాన్ని దొంగిలించిన గుర్తుతెలియని దుండగులు

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ మండలం కొండ భీమనపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గిరిజన నగర్ తండాలో గురువారం అర్ధరాత్రి దేవాలయంలోని నంది విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు దొంగిలించిన సంఘటన చోటుచేసుకుంది. దేవాలయంలో త్రవ్వి నంది విగ్రహాన్ని దొంగిలించిన వారిని గుర్తించాలని శుక్రవారం దేవరకొండ జడ్చర్ల జాతీయ రహదారిపై గ్రామస్తులు రాస్తారోకో నిర్వహించారు. తండాలోని దేవాలయంలో నంది విగ్రహాన్ని ఏర్పాటు చేశామని, ఆ నంది విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు దొంగిలించడం దారుణమన్నారు. దుండగులను వెంటనే గుర్తించి తమ గ్రామస్తులకు చెందిన నంది విగ్రహాన్ని అప్ప చెప్పాలని డిమాండ్ చేశారు. గ్రామస్తులు రాస్తారోకో చేయడంతో జాతీయ రహదారిపై భారీ ఎత్తున వాహనాలు ఆగిపోయాయి. దీంతో డిండి సీఐ పరిసరాముల ఆధ్వర్యంలో ఎస్సై నందులాల గ్రామస్తులకు నచ్చజెప్పి రాస్తారోకోను విరమింప చేశారు. ఈ రాస్తారోకోలో మాజీ ఎంపీపీ నేనావత్ వశ్య నాయక్, నాగార్జున, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

నవతెలంగాణ-చింతపల్లి



ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని చింతపల్లి జడ్పీటీసీ కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి, ఎంపీపీ కొండూరు భవాని పవన్ అన్నారు. శుక్రవారం చింతపల్లి మండలంలోని విద్యా కార్యాలయం వద్ద ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్య పుస్తకాలను ప్రధానోపాధ్యాయులకు ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ విద్యారంగ రక్షణకు శ్రీకారం చుట్టిందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వం కల్పించే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు భవాణి పవన్ కుమార్, ఎంఈఓ గురువారావు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాగర్జనను జయప్రదం చేయండి

నవతెలంగాణ-మునుగోడు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు పరచాలని డిమాండ్ చేస్తూ జూన్ 4న కొత్తగూడెంలో జరిగే సీపీఐ ప్రజాగర్జనను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు. శుక్రవారం మునుగోడు పార్టీ కార్యాలయంలో జరిగిన మండల కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో పేద ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్ పారిశ్రామిక వర్గాల కొమ్ము కాస్తున్నాయని ఆయన ఆరోపించారు. సిపిఐ ప్రజా గర్జనకు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గుజ్జ రామచంద్రం, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి టి.వెంకటేశ్వర్లు, చాపల శ్రీను, బి. లాలూ, బండమీది యాదయ్య, గోస్కొండ లింగయ్య, ఈదుల కంటి కైలాసం, వనం ఎంకన్న, కాగితం వెంకన్న, సత్తమ్మ, దుబ్బ వెంకన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వర్షాన్ని ఒడిసి పట్టుకోండి అంశంపై వ్యాసరచన

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్, నెహారు యువ కేంద్రం నల్లగొండ ఆధ్వర్యంలో శుక్రవారం వర్షాన్ని ఒడిసి పట్టుకోండి కార్యక్రమంపై వ్యాసరచన, వక్తృత్వ పోటీ, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. 63 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఎన్వీటీ మాట్లాడుతూ విద్యార్థులు రాత రూపంలో, డ్రాయింగ్ రూపంలో, స్పీచ్ రూపంలో, వర్షపు నీరుని ఎలా ఆదా చేయాలనే దాని గురించి చక్కగా వివరించారన్నారు. అనంతరం సభ్యులతో కలిసి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్‌గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, రాపోలు నిరంజన్ తాళ్ల సురేష్, కే. సుజాత, హెూటల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎర్ర రాజు, కరాటే మాస్టర్ శ్రీను, డాన్స్ మాస్టర్ జగన్, దుర్గేష్, యాదయ్య, సత్యం, మధు, తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీకి జిల్లా యంత్రాంగం సిద్ధం

- రెండవ విడతలో 37,078 మందికి గొర్రెల పంపిణీ
- అధికారుల శిక్షణ కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ

జేడీ యాదగిరి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



జిల్లాలో రెండవ విడత గొర్రెల పంపిణీకి జిల్లా అధికార యంత్రాంగం సమాయత్తం అవుతున్నదని జిల్లా పశుసంవర్ధన శాఖ జెడి యాదగిరి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రెండవ విడత గొర్రెల పంపిణీ జూన్ నెలలో ప్రారంభించ నున్నందున గొర్రెల ప్రొక్యూర్ మెంట్‌కు నియమించిన జిల్లా అధికారులకు టెక్నికల్ అంశాలపై పశు సంవర్ధక శాఖ జెడి యాదగిరి శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మొబైల్ యాప్‌లో కొనుగోలు వివరాలు నమోదు చేయుట పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి విడత జిల్లాలో 28,234 మంది లబ్ది దారులకు గొర్రెలు పంపిణీ జరిగిందని, రెండవ విడత గొర్రెల పంపిణీ కి 37,078 మంది లబ్దిదారులను ఎంపిక చేసినట్లు తెలిపారు. లబ్ది దారుల వాటా కింద వారి వర్చువల్ అకౌంట్ ద్వారా లబ్ది దారుడు చెల్లించ వలసిన రూ.43,750 లు జిల్లా కలెక్టర్ అకౌంట్‌కు చెల్లింపు చేయగానే ఈ లాట్‌లో లబ్ది దారుడికి గొర్రెల పంపిణీ మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే 6,600 మంది లబ్ది దారులు రూ.43,750 తమ వాటా కింద చెల్లించారని, గొర్రెల పంపిణీ సేకరణకు నియమించిన జిల్లా అధికారులు జిల్లాకు కేటాయించిన అనంత పూర్,కడప జిల్లా ల నుండి లబ్ది దారులతో వెళ్లి కొనుగోలు చేస్తారని తెలిపారు.కొను గోలు చేసేప్పుడు మొబైల్ యాప్ లో కొనుగోలు వివరాలు ఏ విధంగా నమోదు చేయాలి, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జె.డి.జిల్లా అధికారులకు,సహాయకులకు ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధన శాఖకు సంబంధించిన, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష ఫలితాలు విడుదల

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖకు చెందిన జిల్లా స్థాయి స్టడీసర్కిల్లలో గ్రూపు పరీక్షలు, బ్యాంకులు, రైల్వేలు, కేంద్ర ఉద్యోగాల పోటీ పరీక్షలకై నిర్వహించబడే ఐదునెలల ఫౌండేషన్ కోర్సు శిక్షణ యందు ప్రవేశానికై ఈ నెల 21 వ తేదీన రాష్ట్రంలోని 11 జిల్లా కేంద్రాల్లో నిర్వహించిన ప్రవేశ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీధర్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ప్రతి జిల్లాకు సంబంధించిన అభ్యర్థుల హాల్ టికెట్ వారీ రిజల్ట్, జనరల్ మెరిట్, సెలక్షన్ లిస్టులను స్టడీసర్కిల్ వెబ్ సైటు tsstudycircle.co.in లో అభ్యర్థుల సౌకర్యార్థం ఉంచినట్లు తెలిపారు. అలాగే వివిధ రిజర్వేషన్‌లతో కూడిన సెలక్షన్ లిస్టులను సంబంధిత జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారికీ, స్టడీసర్కిల్ హానరరీ డైరెక్టర్‌కు పంపడం జరిగిందని, ఆయా జిల్లాల అధికారులు ఎంపికయిన అభ్యర్థులకు ఫోన్ ద్వారా, వాట్సాప్ ద్వారా సమాచారం అందించాలని ఆదేశించినట్టు పేర్కొన్నారు. ఎంపిక అయిన అభ్యర్థులు తమ కులం, ఆదాయం 2022 ఏప్రిల్ నెల తరువాత పొందిన కులం, ఆదాయం, జనన ధృవీకరణ, ఆధార్, డిగ్రీ మెమో, డిగ్రీ ఒరిజినల్, టీసీలతో ఈ నెల 29, 30, 31 వ తేదీలలో తమ జిల్లా స్టడీసర్కిల్ నందు అడ్మిషన్ కొరకై వెళ్ళాల్సిందిగా పేర్కొన్నారు. ఇతర వివరాలకై సంబంధిత జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని లేదా, స్టడీ సర్కిల్ నందు గాని సంప్రదించాలని సూచించారు.

సేంద్రియ పద్ధతుల్లో సాగు చేసిన కూరగాయలను తినాలి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ప్రజలు ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు సేంద్రియ పద్ధతుల్లో సాగు చేసిన కూరగాయల్ని తినాలని జీవవైవిధ్య పరిరక్షక అవార్డు గ్రహీత సురేష్ గుప్త పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయం నందు జీవవైవిధ్యం పర్యావరణ పరిరక్షణ “ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ . ప్లాస్టిక్ వినియోగం తగ్గించి, చేనేత వస్త్రాన్ని ఉపయోగించాలి, మొక్కలు నాటయోగా సాధన చేయాలి, నవధాన్యాల ఆహారం తీసుకోవాలని సూచించారు. ఎంపీడీవో యాదగిరి గౌడ్ మాట్లాడు తూ ప్రజలందరూ విధిగా ప్లాస్టిక్ నిషేధానికిపూనుకోవాలని సూచించారు. నీటిని పొదుపుగా ఉపయోగించాలితడి చెత్త, పొడి చెత్తలను వేరు చేసి వర్మికంపెనీ తవారు.చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డి పిఎం బెనర్జీ, ఒ పిఎం మోహన్ రెడ్డి, ఏటీఎం డాక్టర్ దుదిమెట్ల శ్రీనివాస్ , మండల సమాఖ్య సభ్యులు, వివో ఏ , సి సి లు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులు నేడు రిపోర్ట్ చేయాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఈనెల 28 నుండి 31 వరకు హైదరాబాద్ నగరంలోని వివిధ క్రీడా స్టేడియాల్లో జరిగే రాష్ట్ర స్థాయి సీఎం కప్ క్రీడోత్సవాలకు నల్లగొండ జిల్లా తరపున ఎంపికైన వివిధ క్రీడలకు చెందిన క్రీడాకారులు నేడు ఉదయం 10 గంటలకు నల్లగొండ పట్టణంలోని మేకల అభినవ్ అవుట్ డోర్ స్టేడియంలో రిపోర్ట్ చేయాలని జిల్లా యువజన క్రీడలశాఖ అధికారి మక్బూల్ అహ్మద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2 కలర్ పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ ఒరిజినల్, జిరాక్స్ కాపీలతో రిపోర్ట్ చేయాలని తెలిపారు.

ఆర్థిక సాయం

చింతపల్లి : చింతపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ లతీఫ్ రోకియా కూతురి వివాహానికి రూ.10 వేల ఆర్థిక సాయాన్ని జెడ్పీటీసీ కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మహమ్మద్ ఖలేద్, ఫయాజ్, ఆసిఫ్, నయీమ్, యాదయ్య, మధు, గునుకుల రమేష్, శంకర్, సర్పంచ్ దండేటికార్ లలిత బాయ్, మోహన్, మురళి తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ద కాలంలో మారని తలరాతలు

నవతెలంగాణ-నకిరేకల్

తెలంగాణ రాష్ట్రం సాధించుకుని దశాబ్ద కాలం అవుతున్న తెలంగాణ ప్రజల తలరాతలు మారలేదని టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ విమర్శించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని సహించలేక 1,569 మంది బలిదానాలతో ఏర్పడ్డ తెలంగాణలో నీళ్ళు రాలే, నిధులు రాలే, నియామకాలు జరగలేదన్నారు. యువకుల బలిదానాలతో చలించి 3.8 కోట్ల తెలంగాణ ప్రజల అభీష్టం మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని సోనియా గాంధీ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే నేడు ఎవరి పాలయ్యిందన్నారు. 16 వేల కోట్ల మిగులు బడ్జెట్ తో రాష్ట్రాన్ని అప్పగిస్తే దశాబ్ద కాలంలో 5 లక్షల కోట్ల అప్పుతో అప్పుల తెలంగాణగా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు.దశాబ్ద కాలంలో పేదలను, యువతను, రైతులను అరిగోస పెట్టిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలు చేసుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు గాజుల సుకన్య శ్రీనివాస్, దైద స్వప్న, నాయకులు బొబ్బలి నరసింహారెడ్డి, నామిరెడ్డి కృష్ణారెడ్డి, ఎండీ.యూసుఫ్ , అబ్దుల్ మజీద్ , చెనగోని రాజశేఖర్‌గౌడ్, నర్సింగ్ మహేష్‌గౌడ్, వంటెపాక సతీష్ పాల్గొన్నారు.

కంటి వెలుగు సిబ్బందికి సన్మానం

నవతెలంగాణ-వేములపల్లి

కంటి వెలుగు కార్యక్రమం పూర్తి అయిన సందర్భంగా మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో సిబ్బందిని జెడ్పీటీసీ ఇరుగు మంగమ్మా వెంకటయ్య శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో ఎంతోమందికి కంటి పరీక్షలు నిర్వహించారన్నారు. ఆర్థిక స్తోమత లేక ఆసుపత్రులకు వెళ్లలేని వారికి ఈ పథకం ఎంతో ఉపయోగపడిందన్నారు. అనంతరం వారిని శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రోహిత్ రెడ్డి, డాక్టర్ సుచరిత, స్వామి, శాంతమ్మ, పద్మ, సోమాచారి, ప్రమీల, జయమ్మ, శ్రీదేవి ,రేగురి దివ్యభారతి, ఝాన్సీ, ఉప సర్పంచ్ కట్ట మట్టమ్మ, పిఎసిఎస్ డైరెక్టర్ బంటు సైదులు, రాము తదితరులు పాల్గొన్నారు.

స్టేట్ బ్యాంక్ సంధ్యా శిబిరం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

భారతీయ స్టేట్ బ్యాంకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో సంధ్యా శిబిరం కార్యక్రమాలను నిర్వహిస్తుంది. దీనిలో భాగంగా చిట్యాల పట్టణంలోని రైతు వేదిక భవనంలో బ్యాంకు అధికారులు గురువారం రాత్రి సంధ్యా శిబిరం సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైతులు, సమద్భావన సంఘాల సభ్యులు, చిరు వ్యాపారస్తులు హాజరయ్యారు. పలు విషయాలపై వారికి అవగాహన కల్పించారు. రుణాలు సకాలంలో చెల్లించడం ద్వారా కలిగే ప్రయోజనాలు, తదితర ప్రయోజనాల గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్బీఐ సీజీఎం అమిత్ జింగ్రాన్ మాట్లాడారు.అనంతరం మహిళా సంఘాలకు, చిరు వ్యాపారస్తులకు రుణాల మంజూరు పత్రాలను అందించారు. సకాలంలో రుణాలు చెల్లించిన రైతులను, ఖాతాదారులను ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జీఎం దేవాశిష్ మిత్రా, డీజీఎం ప్రశాంత్ కుమార్, ఏజీఎం మహమ్మద్ అలీముద్దీన్, నాబార్డ్ డీడీఎం వినయ్, వ్యవసాయ శాఖ ఏడి హుస్సేన్ బాబు, హార్టికల్చర్ ఆఫీసర్ విద్యాసాగర్, చిట్యాల, ఉరుమడ్ల, ఎల్లారెడ్డిగూడెం బ్రాంచ్ ల మేనేజర్లు డి.సత్యం, వంశీ, చంద్రశేఖర్లు పాల్గొన్నారు.